
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 242 | శనివారం 25-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## మహోనియా ఆసుపత్రి ని
# సీజ్ చేయండి.

**చనిపోయిన మహిళపై లక్షల ఫీజులు వసూలు చేసిన ఆసుపత్రి**
**పొదిల వెంకట్ డిమాండ్**




హైదరాబాద్/ సామాజిక తెలంగాణ ఇన్వెస్టిగేషన్ బ్యూరో

రాష్ట్రంలో కొన్ని కార్పొరేట్ హాస్పిటల్ లో ఠాగూర్ సినిమాలో చనిపోయిన పేషంట్ కు ట్రీట్మెంట్ చేసి లక్షలు పేషెంట్ నుండి గుంజిన విధంగా నేడు కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు పేషెంట్ చనిపోయినాక కూడా బతికున్నాడని వారి కుటుంబ సభ్యులను భ్రమలో పెట్టి లక్షల కు లక్షలు గుంజుతున్న ఉదంతాలు కనబడుతున్నాయని వాటిపై కొరడ జలుపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రైవేట్ హాస్పిటల్స్ పేషెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా పొదిల వెంకట్ అన్నారు. ఆయన శుక్రవారం సామాజిక తెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మన్నెగూడ లో ఉన్న మహోని హాస్పిటల్ లో శుక్రవారం మృతి చెందిన మహిళకి చికిత్స చేస్తున్నామంటూ బాధితుల నుండి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలిస్తామని కుటుంబ

-మిగతా 2 లో



## ఆర్టీసీ డ్రైవర్
# బలిదానం

### సమ్మెలో విషాదం

- నర్సంపేటలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం
- 90 శాతం కాలిన గాయాలు.. హైదరాబాద్‌కు తరలింపు
- చికిత్స పొందుతూ శంకర్ గౌడ్ కన్నుమూత
- డ్రైవర్ మరణంపై సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం దిగ్భ్రాంతి
- ఇది ప్రభుత్వ హత్యేనని బండి సంజయ్ ఫైర్
- ఆత్మ బలిదానాలు వద్దని హరీష్ రావు పిలుపు


హైదరాబాద్,

ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు.

-మిగతా 2 లో

# బెంగాల్‌లో జగిల్ రాజ్ ఖేల్ ఖతం

- భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక
- టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ
- ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



కోల్‌కతా,

: పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా

-మిగతా 2 లో

# ఢిల్లీ నుంచి బీజేపీని తరిమేస్తా..

- బెంగాల్ తర్వాత ఢిల్లీనే లక్ష్యం
- బీజేపీని అధికారంలోంచి కూలదోయడమే నా లక్ష్యం
- సీఎం మమతా బెనర్జీ ప్రకటన



న్యూఢిల్లీ

పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత తమ తదుపరి లక్ష్యం ఢిల్లీ పీఠం నుంచి బీజేపీని కూలదోయడమేనని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. గురువారం చౌరింగీలో జరిగిన ఒక ఎన్నికల సభలో ఆమె మాట్లాడుతూ బెంగాల్‌లో విజయం సాధించిన తర్వాత బీజేపీని నాశనం చేయాలని అనుకుంటున్నామని, కమలం పార్టీని గద్దె దించి ఢిల్లీలో అధికారాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు.

-మిగతా 2 లో




## ఆర్టీసీ సమ్మెలపై ప్రభుత్వం
# సానుకూలం

- సమ్మెపై జేఏసీతో మంత్రుల చర్చలు
- ఆర్టీసీని బలోపతేం చేద్దామన్న భట్టి

హైదరాబాద్,

ఆర్టీసీ సమ్మెపై చర్చలు కొలిక్కి వచ్చినట్లేనని భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల సానుకూలతతో ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ కొనసాగుతోంది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.ఆర్టీసీని మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ చిన్నాభిన్నమైంది. అప్పటి పాలకులు ఎంత కఠినంగా వ్యవహరించారో మీకందరికీ తెలుసు. గత పాలకుల మాదిరిగా మేము వ్యవహరించబోం. ఆర్టీసీకి సంబంధించిన పాలన, విధానపరమైన నిర్ణయాలపై చర్చిద్దాం. కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించు కుందామని భట్టి అన్నారు. మొత్తం 32 డిమాండ్లను జేఏసీ నేతలు మంత్రుల ముందు ఉంచారు. ఇప్పటికే 29 డిమాండ్లపై సానుకూలంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రకటించిన నేపథ్యంలో.. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు గుర్తింపు, పీఆర్సీపై

-మిగతా 2 లో

## పేదల సంక్షేమమే కాంగ్రెస్
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మధుయాష్కి గౌడ్

ఎల్బీనగర్ /హైదరాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్/ ఏప్రిల్ 24

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని రాధా మానసిక వికలాంగుల సంస్థలోఏర్పాటు చేసిన దివ్యాంగులకు వాహనాల ( త్రి చక్ర స్కూటీ లు ) పంపిణీ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి ల తో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు సదరు వాహనాలను అందజేశారు. అంతేకాకుండా దివ్యాంగులకు హెల్మెట్లను అందజేశారు. శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వికలాంగులకు వాహనాలను అందజేసిందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి లో భాగంగా మైనారిటీలకు కూడా




కుట్టుమిషన్లు, ఈ - స్కూటర్లను కూడా ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను సమాంతరంగా కొనసాగిస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు.. తదితర పేదల సంక్షేమం కోసం పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో సిడిపిఓ రేణుక

-మిగతా 2 లో

## చిన్నస్వామిలో
# కింగ్ షో..

- 206 రన్స్ టార్గెట్ ఉఫ్..
- గుజరాత్‌ను చిత్తు చేసిన ఆర్సీబీ..!
- 206 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు
- పాయింట్ల పట్టికలో రెండో ప్లేసుకు చేరిన ఆర్సీబీ




న్యూఢిల్లీ

ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదో విజయం సాధించింది. శుక్రవారం బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచులో ఆర్సీబీ.. 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్.. 3 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది

-మిగతా 2 లో

## ఆమ్ఆద్మీ పార్టీకి
# భారీ షాక్..

### పార్టీకి ఎంపీ రాఘవ్ చద్దా గుడ్‌బై

- మరో ఇద్దరు ఎంపీలతో కలిసి నబీన్ సమక్షంలో బీజేపీలో చేరిక
- మొత్తం ఏడుగురు ఎంపీలు కమలం గూటికి చేరుతున్నట్లు ప్రకటన
- దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి తమ పార్టీ ఎంపీలను బీజేపీ లాక్కుంటున్నదని ఆప్ ఆగ్రహం



న్యూఢిల్లీ,

అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ఆద్మీపార్టీకి (ఆప్) భారీ షాక్ తగిలింది. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన రాజ్యసభ సభ్యులు రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్ శుక్రవారం బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ సమక్షంలో కాషాయ కండువా

-మిగతా 2 లో

## పశ్చిమ బెంగాల్
# ఎన్నికల్లో విజయం బీజేపీదే

- మొదటి దశలో 110కి పైగా సీట్లు గెలుస్తాం
- కేంద్రహోంమంత్రి అమిత్ షా ధీమా

కోల్‌కతా,

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో

-మిగతా 2 లో



## గర్భాన్ని కొనసాగించాలని ఏ
# కోర్టూ బలవంతం చేయలేదు

- మైనర్ అబార్షన్‌పై సుప్రీం తీర్పు



2 లో

# బెంగాల్‌లో జగిల్ రాజ్ ఖేల్ ఖతం

మొదటి తరువాయి

జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

# ఢిల్లీ నుంచి బీజేపీని తరిమేస్తా..

మొదటి తరువాయి

'బీజేపీకి మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరి పేర్లను వారి చిరునామాలతో సహా నేను నమోదు చేసుకుంటున్నా. గుర్తుంచుకోండి మీకు (బీజేపీకి) మమ్మల్ని ఓడించే సత్తా లేదు. మేం అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. మా హక్కుల కోసం పోరాడుతున్నాం. నేను పుట్టింది బెంగాల్‌లో, ఆఖరి శ్వాస తీసుకునేది కూడా బెంగాల్‌లోనే' అని ఆమె అన్నారు. 'నేను అధికార పీఠాన్ని ఆశించను. ఢిల్లీలో బీజేపీని అధికారంలోంచి కూలదోయడమే నా లక్ష్యం. బెంగాల్‌లో వారి పతనం అనివార్యమే అయినప్పటికీ, ఢిల్లీ నుంచి కూడా వారిని కూలదోయాల్సిందే' అని ఆమె పేర్కొన్నారు. అయితే ఆమె ప్రకటనను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అపహాస్యం చేశారు.

# ఆర్టీసీ సమ్మెలపై ప్రభుత్వం సానుకూలం

మొదటి తరువాయి

చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బోర్డు పరిధిలోని సమస్యలను యాజమాన్యం, ఉద్యోగులు పరిష్కరించుకోవాలని.. ప్రభుత్వ పరిధిలోని అంశాలను పరిష్కరిస్తామని మంత్రులు తెలిపారు.

# చిన్నస్వామిలో కింగ్ షో..

మొదటి తరువాయి

అనంతరం ఆర్సీబీ 18.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్.. భారీ స్కోరు చేసింది. ఓపెనింగ్ బ్యాటర్ సాయి సుదర్శన్ (100) సెంచరీతో 205/3 స్కోరు చేసింది. ఓ దశలో ఈజీగా 230ం రన్స్ చేసేలా కనిపించిన గుజరాత్‌ను.. ఆర్సీబీ బౌలర్లు తక్కువ స్కోరుకే పరిమితం చేశారు.అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. ఏ దశలోనూ ఇబ్బంది పడలేదు. మూడో ఓవర్ చివరి బంతికి జాకబ్ బెథెల్ (14) ఔట్ అయ్యాడు. ఈ వికెట్ తర్వాత అసలు విధ్వంసం ప్రారంభమైంది. విరాట్ కోహ్లీ (44 బంతుల్లో 81 రన్స్), దేవ్ దత్ పడిక్కల్ (27బంతుల్లో 55 రన్స్) పోటాపోటీగా బౌండరీలు బాదడంతో ఆర్సీబీ విజయం దిశగా అడుగులు వేసింది. వీరిద్దరూ రెండో వికెట్‌కు 59 బంతుల్లో 115 పరుగులు జోడించారు. జట్టుకు విజయాన్ని ఖరారు చేశారు. చివర్లో వికెట్లు పడినా.. కృనాల్ పాండ్యా (12 బంతుల్లో 23 రన్స్) లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో ఆర్సీబీ 18.5 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.కాగా ఈ సీజన్‌లో తమ హోమ్ గ్రౌండ్ అయిన బెంగళూరులోని చిన్నస్వామిలో ఆర్సీబీ ఐదు మ్యాచులు ఆడింది. మరో రెండు హోమ్ లీగ్ మ్యాచులను ఆ జట్టు.. రాయ్‌పూర్ వేదికగా ఆడనుంది. చిన్నస్వామిలో ఆడిన ఐదింట్లో ఆర్సీబీ.. నాలుగు మ్యాచులలో గెలుపొందింది. ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో మాత్రం ఓడిపోయింది. ఇక ఈ విజయంతో ఆర్సీబీ.. పాయింట్ల పట్టికలో రెండో ప్లేసుకు దూసుకెళ్లింది. ఆ జట్టు ఖాతాలో ప్రస్తుతం 10 పాయింట్లు.. ం1.101 నెట్ రన్ రేట్ ఉంది. గుజరాత్ టైటాన్స్.. ఏడు మ్యాచులలో మూడు విజయాలతో ఏడో ప్లేసులో నిలిచింది.

## పశ్చిమ బెంగాల్

# ఎన్నికల్లో విజయం బీజేపీదే

మొదటి తరువాయి

మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు. మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మొదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ పక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెల్లడిస్తారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటి తరువాయి

డిడిఆర్ సి రమేష్ , సూపర్ ఇండెంట్ ఇమ్రానుద్దీన్ ఇతర అధికారులు వనజ, గీత, చంద్ర పావని, యాదగిరి, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ రాగుల వెంకటేశ్వర రెడ్డి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ సురేందర్ రెడ్డి శ్రీపాల్ రెడ్డి వేణుగోపాల్ యాదవ్ చెన్న గోని రవీందర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు , పన్యాల జయపాల్ రెడ్డి మెగావత్ గణేష్ నాయక్ దేవాలయ కమిటీల డైరెక్టర్లు భవాని శంకర్ , దిండు ప్రవీణ్ గౌడ్ , నాయకులు బద్రీనాథ్ భీమిడి రామకృష్ణ రెడ్డి కృపాకర్ రెడ్డి , గణేష్ రెడ్డ , బొగ్గరాపు శరత్ చెరుకు చిరంజీవి ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్ షరీఫ్ , దాము మహేందర్ యాదవ్ ఆల వెంకట్ రెడ్డి బొగ్గారపు వరుణ్ , శ్రీనాథ్ , కొండోజు శ్రీనివాస్, వసంత , సునీల్ బాబు , జాంగిర్ బాబా గౌడ్, నాగార్జున రెడ్డి విజయ రంగ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ బలిదానం

మొదటి తరువాయి

స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 90 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్



కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

**ఇది ప్రభుత్వ హత్యే: బండి సంజయ్**

మరోవైపు డ్రైవర్ మృతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పట్టించుకోనందునే ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**బలిదానాలు వద్దు: హరీశ్ రావు పిలుపు**

లిఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం మా హృదయాలను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు.లి సంస్థను కాపాడేందుకు, కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన శంకర్ గౌడ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో ఓ పోస్ట్ పంచుకున్నారు.

"హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప, ఇలాంటి ఆత్మబలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని హృదయపూర్వకగా మనవి చేస్తున్నాం. శంకర్ గౌడ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే బాధ్యత. ఈ ప్రభుత్వ ఆలస్యం, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడంవల్లే ఈ దుస్థితి వచ్చింది. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు సైతం అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు రేవంత్ రెడ్డి? ఇలా ఎంత మందిని బలి తీసుకుంటావు?

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ఆవేదనను పరిగణలోకి తీసుకొని, ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించి, కార్మికుల్లో విశ్వాసం కల్పించాలి. శంకర్ గౌడ్ అమరుడైన రోజును "అపాయింటెడ్ డే" గా ప్రకటించి, ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఆర్టీసీ కార్మిక సోదరులారా, మీరు చేస్తున్న పోరాటానికి మేమంతా అండగా ఉన్నాం. అధైర్యానికి లోనుకాకండి. కలిసికట్టుగా, న్యాయబద్ధంగా పోరాడి మన హక్కులను సాధించుకుందాం. ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని మరోసారి మనవి చేస్తున్నాం." అని హరీశ్ రావు ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్..

మొదటి తరువాయి

కప్పుకున్నారు. మిగిలిన నలుగురు ఆప్ ఎంపీలు మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్, స్వాతీ మలివాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్ సాహ్నీ తర్వాత బీజేపీలో చేరతారు. పార్టీలో చేరిన ముగ్గురు ఎంపీలకు నబీన్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన రాఘవ్ చద్దా ఒక పార్టీకి చెందిన మొత్తం ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది మరో పార్టీలో విలీనం కావచ్చని రాజ్యాంగం చెబుతున్నదని అన్నారు. రాజ్యసభలో ఆప్‌ను బీజేపీలో విలీనం చేయడానికి సంబంధించి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు ఒక లేఖ సమర్పించినట్లు చెప్పారు. లేఖతోపాటు అవసరమైన అన్ని పత్రాలను అందచేసినట్లు చద్దా చెప్పారు. ఆప్‌కు చెందిన 10 మంది రాజ్యసభ ఎంపీలలో ఏడుగురు బీజేపీలో చేరితే సంజయ్ సింగ్, సంత్ బల్బీర్ సింగ్ సీచేవాల్, ఎన్‌డీ గుప్తా మాత్రమే మిగులుతారు. మూడింట రెండు వంతుల మంది ఎంపీలు పార్టీ మారితే వారికి పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం వర్తించే అవకాశం లేదు. ఎంపీలు పార్టీని వీడటంపై ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ఎక్స్‌లో స్పందించారు. పంజాబీలకు బీజేపీ మళ్లీ ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆప్‌పై చద్దా ధ్వజం**

అంతకుముందు, విలేకరుల సమావేశంలో అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌తో కలసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న రాఘవ్ చద్దా ఆప్ రాజ్యసభ ఎంపీల్లో మూడింట రెండు వంతుల మంది బీజేపీలో విలీనం కావడానికి రాజ్యాంగ నిబంధనలను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆప్‌కు రాజీనామా చేసి తాము కూడా బీజేపీలో చేరనున్నట్లు ప్రదీప్ పాఠక్, అశోక్ మిట్టల్ ప్రకటించారు. తన రక్త స్వేదాలతో పెంచి పోషించిన పార్టీ తన వ్యవస్థాపక సిద్ధాంతాల నుంచి పక్కకు తప్పుకుందని చద్దా చెప్పారు. తన 15 ఏండ్ల యవ్వనాన్ని పార్టీ కోసం ధారపోశానని, ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలు, విలువలు, నైతిక సూత్రాల నుంచి వేరుపడిందని ఆయన చెప్పారు. వారి పాపాలలో తాను పాలుపంచుకోలదలచుకోలేదని, వారి నేరంలో తనకు ప్రమేయం లేనందున వారి స్నేహానికి తాను అర్హుడిని కానని ఆయన వ్యాఖ్యానించారు.

**ఏం తక్కువ చేశామని బీజేపీ పంచన చేరావ్: ఆప్ మండిపాటు**

తమ పార్టీకి చెందిన 10 మంది రాజ్యసభ ఎంపీల్లో ఏడుగురు బీజేపీలో చేరిన తర్వాత కూడా బీజేపీ ఆపరేషన్ కమలం చేపడుతున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)ఆరోపించింది. తమ ఏడుగురు ఎంపీలను లాక్కునేందుకు ఈడీ, సీబీఐని బీజేపీ ఉపయోగిస్తున్నదని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. చద్దాకు కోరిన పదవులన్నీ ఇచ్చామని, చివరకు బీజేపీ పంచన చేరారని ఆయన విమర్శించారు. భయాన్ని సృష్టించి ఆపరేషన్ కమలాన్ని ప్రారంభించేందుకు బీజేపీ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుందని ఆయన ఆరోపించారు.

# మహోనియా ఆసుపత్రి ని సీజ్ చేయండి.

మొదటి తరువాయి




సభ్యులు చెప్పగానే అసలు నిజం బయటపడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన కట్టెల దివ్య పై మమోనియ హాస్పిటల్ చేసిన ఈ దురాగతానికి ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ను సీజ్ చేయాలని వెంకట్ డిమాండ్ చేశారు.ఇలాంటి ఆస్పత్రుల్లో ప్రధానంగా రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాలలో విపరీతంగా ఉన్నాయని వాటిని గుర్తించి లైసెన్స్ రద్దు చేయాలని ఆయన వైద్య అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతో పేరు ఎన్నిక గల కామినేని హాస్పిటల్ లో కూడా ఎంజో గ్రామ్ గ్రామ్ పరీక్ష కని పేషెంట్ వెళితే అవగాహన లేని జూనియర్ డాక్టర్లతో ట్రీట్మెంట్ చేయించి నడుచుకుంటూ వచ్చిన పేషెంట్ ని చంపేసిన ఉదాంతాన్ని ఆయన ఉదాహరించారు. ఈ మధ్యకాలంలో వనస్థలిపురంలో ఒక డెంటల్ హాస్పిటల్ లో పళ్ళ చికిత్స చేస్తానని చెప్పి ఒక దళిత మహిళను బలత్కారం చేసిన సంఘటన కూడా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని ఇలాంటి హాస్పిటల్లో సీజే చే సి లైసెన్స్ ను శాశ్వతంగా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రీట్మెంట్ల రేట్లు పట్టిక ప్రతి హాస్పిటల్లో పెట్టాలని ప్రభుత్వానికి తమ సంఘం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన దాన్ని పట్టించుకోలేదని ఆయన వాపోయారు. ఈ విషయంపై అన్ని జిల్లాల డిఎంహెచ్వోలు చొరవ తీసుకొని ప్రైవేట్ ఆస్పత్రులలో రేట్లు పట్లుగా కొరకు ఒత్తిడి చేయాలని ఆయన సూచించారు. ఈ మధ్యకాలంలో రిహాబ్ సెంటర్ లో కూడా కనీస వసతులు లేకుండా పర్మిషన్లు ఇస్తున్నారని వాటిపై పర్యవేక్షణ కరువైందని అలాంటి సెంటర్లకు పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని వెంకట్ విజ్ఞప్తి చేశారు. వేసవి ఎండలు విపరీతంగా ఉండటం వలన ప్రజలు ఎండల బారిన పడి ప్రాణాల మీదికి తెచ్చుకోకుండా వారికి తగు సూచనలు ఇచ్చే విధంగా ఆరోగ్య శాఖ కార్యకర్తలు ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వడానికి అన్ని గ్రామాలలో తిరిగి ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని వెంకట్ సూచించారు..

## గర్భాన్ని కొనసాగించాలని ఏ

# కోర్టూ బలవంతం చేయలేదు

### మైనర్ అబార్షన్‌పై సుప్రీం తీర్పు



**న్యూఢిల్లీ**

ఏ న్యాయస్థానం కూడా ఇష్టం లేకుండా గర్భాన్ని కొనసాగించాలని మహిళను, అందునా ఒక బాలికను బలవంతం చేయలేదని పేర్కొన్న సుప్రీం కోర్టు ఏడు నెలల తన గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకోవడానికి 15 ఏండ్ల బాలికకు అనుమతి ఇస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. జన్మించబోయే బిడ్డ ఎంపిక కంటే.. గర్భం దాల్చిన బాలికకే ప్రాధాన్యత ఉంటుందని, అటువంటి గర్భాన్ని కొనసాగించడం వల్ల మైనర్ మానసిక ఆరోగ్యం, విద్యావకాశాలు, సామాజిక హోదా, వివాహంపై దుష్ప్రభావాలు పడే అవకాశం ఉందని జస్టిస్‌లు బీవీ నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది.మహిళ పునరుత్పత్తి స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అదే సమయంలో.. ఇష్టంలేని గర్భాన్ని మోస్తున్న మహిళను దానిని కొనసాగించాలని బలవంతం చేస్తే అది రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని తెలిపింది. ఈ కేసులో మైనర్ అవాంఛితంగా వచ్చిన గర్భాన్ని కొనసాగించాలని అనుకోవడం లేదని, ఈ విషయం ఆమె రెండుసార్లు ఆత్మహత్యా యత్నాల ద్వారా వెల్లడైందని ధర్మాసనం పేర్కొన్నది.

## ఒక్క నెలలో 46,750

# మందిపై వేటు!

మొదటి తరువాయి

పథకం అమలవుతున్నది. ఈ ఏడాది ద్వితియార్థంలో మరిన్ని కోతలకు ఈ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. మెటా సీఈవో జుకర్‌బర్గ్ ఈ విషయమై ఇప్పటికే ఉద్యోగులకు సూచన చేస్తూ ఏఐ వల్ల పెద్ద టీమ్‌ల అవసరం తగ్గొచ్చని తెలిపారు. మరోవైపు వచ్చే నెల్లో మరో 8 వేల మంది ఉద్యోగులను మెటా ఇంటికి పంపనుంది

# ఆర్.టి.సి కార్మికులారా అధైర్యపడకండి

- ఆత్మహత్యలు చేసుకోకండి.




సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి.

సమ్మె రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. ఆర్.టి.సి కార్మికుల న్యాయమైన సమ్మెకు మాజీ మంత్రివర్యులు సంఘీభావం. ఆర్.టి.సి కార్మికులు చేస్తున్న మూడవరోజు సమ్మెకు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థ రూపకల్పన చేసింది నిజాం నవాబు అని అనాటి నుండి ఆర్.టి.సి కి వేల కోట్ల ఆస్తులు కలిగి ఆర్.టి.సి సంస్థ ఎదిగిందని అన్నారు.అటువంటి ఆర్.టి. సి సంస్థ కె.సి.ఆర్ హయాములో ఆర్.టి.సి కార్మికుల సంక్షేమం కోసం ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఆర్.టి.సి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడానికి చట్టాన్ని రూపొందించి గవర్నర్ అనుమతి కోసం పంపడం జరిగింది అని నాటి గవర్నర్ కాలయాపన వల్ల సాధ్యం కాలేదని వివరించారు. వేతన సవరణ 44శాతం అందించింది కూడా కె.సి.ఆర్ కొనియాడారు. ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారం కోసం పోరాడడం మన ప్రాథమిక హక్కు అటువంటి ప్రాథమిక హక్కును కూడా నేటి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణగ తొక్కడాన్ని తీవ్రంగా ఖండించారు ఆర్.టి.సి కార్మికులు గతములో సమ్మె చేస్తే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వంలో సంస్థను విలీనం చేస్తామన్న రేవంత్ రెడ్డి మాట నిలుపుకొని వెంటనే ఆర్.టి.సి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆర్.టి.సి కార్మికుల ఆందోళనకు సంపూర్ణంగా అండగా ఉంటూ పోరాటం చేస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. నిరంజన్ రెడ్డిజె.ఏ.సి కన్వీనర్ విశ్వనాథం,బొబ్బిలి.ప్రేమ్ కుమార్,పెద్దముక్కుల.రవి,చలపతిరెడ్డి,బి.ఎస్.నారాయణ, గోకం . భాస్కర్ మరియు నాయకులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్,శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి,సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్ హేమంత్ ముదిరాజ్,చిట్యాల. రాము, మంద.రాము,అస్లాం కుమ్మరి సత్యం, తదితరులు ఉన్నారు.

## రెవిన్యూ అంశాలపై సమీక్ష సమావేశం

– సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్.



పెనుబల్లి (ఏప్రిల్ 24), సామాజిక తెలంగాణ.

ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ స్లాట్లు, భూ భారతి కార్యక్రమం, రెవెన్యూ సదస్సులు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు వినతిపత్రాలు, మీ సేవా సర్టిఫికెట్లు, ఎన్నికలకు సంబంధించిన క్లెయిమ్‌లు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. అలాగే సంబంధిత అధికారులతో వివిధ సమస్యలపై చర్చించి, పెండింగ్ వ్యవహారాలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## నకిలీ చాక్లెట్లు విక్రయించిన స్వీట్ హోమ్ వారిపై చర్యలు తీసుకోవాలి

- పిప్రి మాజీ ఎంపిటిసి సభ్యుడు సామెర సురేష్.




ఆర్మూర్,ఏప్రిల్ 24 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద నున్న ఢిల్లీవాల స్వీట్ హోమ్ లో నకిలీ బౌంటి చాక్లెట్లు విక్రయించిన స్వీట్ హోం వారిపై చర్యలు తీసుకోవాలని పిప్రి మాజీ ఎంపీటీసీ సభ్యుడు సామేర సురేష్ ఫుడ్ ఇన్స్ పెక్టర్ కు ఫిర్యాదు చేశారు.నిజామాబాద్ లోని ఆహార భద్రత జిల్లా కార్యాలయంలో నకిలీ చాక్లెట్ల విక్రయం పై ఫిర్యాదు చేశారు. స్వీట్ హోమ్ లో విక్రయించిన బౌంటి చాక్లెట్ల కవర్ పై ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నెంబర్, తేదీ, ఎమ్మార్పీ ధర లేదన్నారు. అదేవిధంగా మ్యానుఫ్యాక్చర్ అడ్రస్ లేని చాక్లెట్ ను విక్రయించారని చెప్పారు.ఈ విషయమై స్వీట్ హోమ్ యజమానులకు ప్రశ్నించగా ఈ చాక్లెట్ల విక్రయం పై సంబంధంలేనట్లు మాట్లాడారని చెప్పారు.ఈ బౌంటి నకిలీ చాక్లెట్లను విక్రయించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.6 ఒరిజినల్ చాక్లెట్లు, ఎమ్మార్పీ,ఎఫ్ ఎస్ ఎస్ ఏఐ నెంబర్ లేని 11 నకిలీ చాక్లెట్లతో పాటు స్వీట్ హోమ్ లో కొనుగోలు చేసిన బిల్లును సైతం ఆహార భద్రత జిల్లా అధికారికి ఆయన అందజేశారు.

## యశీల్ గౌడ్ జన్మదిన సందర్బంగా పేద విద్యార్థులకు టిఫిన్ బాక్స్ లు పంపిణి



భువనగిరి,రూరల్ ఏప్రిల్ 23 సామాజిక తెలంగాణ

భువనగిరి మండల, పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం,ప్రభుత్వ పాఠశాల లో ని విద్యార్థులకు యాదాద్రి భువనగిరి జిల్లా,యువ నాయకులు జె వై జి ఫౌండేషన్ అధినేత యువ నాయకులు జడల యషీల్ గౌడ్ జన్మదిన సందర్భంగా టిఫిన్ బాక్స్ లను బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి పట్టణ నాయకులు,ఎండీ ముజీబ్, ఆధ్వర్యంలో ఉచితంగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతు అన్న అంటే నేనున్నాని,నిత్యం పేద ప్రజలకు తన ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం తొ పాటు నిరుపేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి భవిష్యత్ కు బాటలు వేస్తున్నారని అన్నారు.అదే విధంగా,తన వద్దకు వచ్చిన వారిని ఆదుకునే మంచి మనసున్న నాయకులు యాషీల్ గౌడ్ ఆయురా రోగ్యాలతో,సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు..

## కాంతి హై స్కూల్లో అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రధానం



ఆర్మూర్,ఏప్రిల్ 24 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లోని కాంతి హై స్కూల్లో గురువారం అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రధాన ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థిని, విద్యార్థుల మెరుగైన ప్రదర్శనకు అకాడమిక్ ఇంప్రూమెంట్,బెస్ట్ హ్యాండ్ రైటింగ్ ఆఫ్ ది ఇయర్, స్పోకెన్ ఇంగ్లీష్,డిసిప్లిన్ స్టార్, బెస్ట్ ఇన్ ఆర్ట్స్,మోస్ట్ ప్రోక్టివ్, క్రియేటివ్ థింకర్స్,బెస్ట్ ఇన్ అటెండెన్స్ ఫర్ ద అకాడమిక్ ఇయర్ లలో మెమొంటోస్ తో సర్టిఫికెట్లను పాఠశాల ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా విద్యార్థిని, విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలలో అత్యద్భుతమైనటువంటి ప్రదర్శన కనబరుస్తూ వారి లక్ష్యసాధనకు అవసరమైనటువంటి మెలకువలు నేర్పుతూ భవిష్యత్తులో విజయం సాధించే విధంగా వారికి మా ఉపాధ్యాయని, ఉన్న ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారని తెలపడం జరిగింది.అదేవిధంగా పాఠశాల డైరెక్టర్ వేల్పూర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలోనూ సృజనాత్మకతను వెలికితీయడానికి అవసరమైనటువంటి ప్రణాళికలను రూపొందిస్తూ వారిని ఉత్తేజపరుస్తూ జిల్లా, రాష్ట్రస్థాయి లో ఐఐటి అబాకస్ వేదిక్ మాథ్స్ అనేక అంశాల్లో వారికి భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉండేటువంటి అంశాలలో పరిపూర్ణత తీసుకురావడానికి మా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల యొక్క అభివృద్ధి వారి సాధించినటువంటి విజయం చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

-ఎనుబల్లి ఏప్రిల్ 24 సామాజిక తెలంగాణ.



ఏప్రిల్ 24 (సామాజిక తెలంగాణ):

ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలంలోని తుమ్మలపల్లి , మండాలపాడు గ్రామాలలోని పిపిసి (PPC) కేంద్రాన్ని సబ్–కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాన్ని సందర్శించిన సబ్–కలెక్టర్ రైతులతో పాటు కేంద్ర ఇన్‌చార్జ్‌లతో ప్రత్యక్షంగా మాట్లాడి, మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ, గన్నీ బ్యాగుల సరఫరా మరియు కొనుగోలు విధానం, అలాగే ఇతర సంబంధిత అంశాలపై సమగ్రంగా విచారణ చేశారు. వడ్లు కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమీక్షిస్తూ, ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా కొనసాగేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన వినయ్ రెడ్డి



ఆర్మూర్,ఏప్రిల్ 24 (సామాజిక తెలంగాణ):

తెలంగాణ మంత్రి ట్రైబల్ వెల్ఫేర్,మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలవడం జరిగింది. నందిపేట్ మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ కాంపౌండ్ వాల్ మంజూరు చెయ్యాలి. ఐలాపూర్ గ్రామానికి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ మంజూరు చెయ్యాలి. ఆర్మూర్ పట్టణంలో కోటి రూపాయలతో నాలెడ్జ్ హబ్ సెంటర్ ఐదు మండలాలకి ఒక్కో మండలంలో నాలెడ్జ్ హబ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని మంత్రి కి విన్నవించి వినతి పత్రం సమర్పించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి దానికి వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేయిస్తానని వాగ్దానం చేయడం జరిగింది. వారితో పాటు పాల్గొన్న నందిపేట్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సిలిండర్ లింగం,నందిపేట్ మండల గ్రామాల సర్పంచులు లక్ష్మీనారాయణ,శ్రీకాంత్, సాయి కుమార్,దేవేందర్, దేవదాసు,ముత్యం,నవీన్, మహమూద్, హనుమాన్,సుదన్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డుకు చెందిన షేక్ జానీ గారి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



సామాజిక తెలంగాణ వనపర్తి మండలం టౌన్ న్యూస్ ఏప్రిల్ (24)

వనపర్తి పట్టణం 25వ వార్డుకు చెందిన షేక్ జానీ గారు అనారోగ్య కారణంగా మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్, విజయ్, ఉంగ్లం తిరుమల్, ప్రేమనాథ్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, స్టార్ రహీం వెంకట్ సాగర్, సూర్యవంశం గిరి, హేమంత్ ముదిరాజ్, భాగ్యరాజు, జొహెబ్ హుస్సేన్ ఇమ్రాన్, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, మంద రాము, నందిమల్ల సుబ్బు, రామస్వామి, అస్లం, అలీమ్, వంశీ, ముదసార్, కుమ్మరి సత్యం, ముని కుమార్, శంకర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: ఏఐటీయుసి





**సత్తుపల్లి (ఏప్రిల్ 24), సామాజిక తెలంగాణ.**

సత్తుపల్లి: నరసన్నపేట డిపోకు చెందిన శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ కుటుంబాన్ని ఆదుకోవాలని ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ మూడవరోజు సమ్మెలో భాగంగా సత్తుపల్లి పట్టణంలో మౌన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి డిపో గేట్ ముందు నరసన్నపేట డిపోకు చెందిన శంకర్ గౌడ్ అన్న అకాల మృతికి సంతాపం అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా.. ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని రామకృష్ణ డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో మిలియన్ చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారని అలాగే 2021, 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన పిఆర్సి బకాయాలను వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్ కార్మికుల రావాల్సిన బెనిఫిట్స్ ను తక్షణమే ఇవ్వాలని, ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ లోను నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, పార్టీ మండల పార్టీ కార్యదర్శి తడక మల్ల యోబు. ఏఐటీయూసీ నాయకులు నాగేంద్ర. శ్రీను. ప్రసాద్. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజా యూత్ తరపున చిన్ని పుట్టినరోజు శుభాకాంక్షలు



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ ధనూర గ్రామంలో ని రాజు కూతురు చిన్ని, జన్మదిన సందర్భంగా వృద్ధులకు ,పళ్ళు,బిస్కెట్స్, కూల్డ్రింక్స్, రాజా యూత్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది, వృద్ధులు చిన్నిని ఆశీర్వదించారు, ఇంత చిన్న వయసులోనే ఇలాంటి ఆలోచన రావడం ఎంతో సంతోషంగా సంతోషంగా ఉందని చిన్ని లాంటి వారు ప్రతి ఒక్కరు ఒక గ్రామంలో ఉంటే వదులు సంతోషంగా ఉంటారని తెలిపారు,

## సిసి రోడ్ ప్రారంభించిన సర్పంచ్ తలారి అవినాష్





**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం టెక్మాల్ మండల్ బొడ్మట్ పల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన రాష్ట్ర సర్పంచ్ల ఫోరం కార్యదర్శి తలారి అవినాష్ కుమార్ ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప,పంచాయతీ కార్యదర్శి మౌనిక,నాగ భూషణం, రవిశంకర్,నర్సింలు, విఠల్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ రెడ్డి, ఈశ్వరప్ప,తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి అడుగుల్లో అన్నారుగూడెం
# మూడు నెలల్లోనే 20 లక్షలు వ్యయంతో అభివృద్ధి పనులు

**-ఐదు సంవత్సరాలలో మోడల్ గ్రామంగా తయారు కానున్న అన్నారుగూడెం.**

**- సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ వెల్లడి**





**తల్లాడ ఏప్రిల్ 24, సామాజిక తెలంగాణ న్యూస్...**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది.ఈ మూడు నెలల కాలంలోనే సుమారు 20 లక్షల రూపాయలకు పైగా వ్యయంతో గ్రామంలో మారుమూల ప్రాంతాలకు కూడా సీసీలతో లింకు రోడ్లు నిర్మించారు.సర్పంచ్ గొడ్డ ప్రభాకర్ మాట్లాడుతూ నా రాజకీయ గురువు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మరియు మా ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావుల సలహాలు,సూచనలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తానని మూడు నెలల కాలంలోనే ప్రతి మారుమూల రోడ్డును కూడా సీసీలతో నిర్మించామని,మట్టి రోడ్డు లేని గ్రామంగా చెయ్యాలన్నదే ప్రధాన అజెండాగా పెట్టుకున్నామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలతో నిత్యం గ్రామ సుపరిపాలనే ప్రధాన ధ్యేయంగా నేను,మా పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని ఆయన తెలిపారు.గ్రామంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛ, సమానత్వంతో ఉండాలన్నదే సంకల్పమని ,అందుకు సహకరిస్తున్న పాలకవర్గానికి, ప్రతిపక్షానికి,నాయకులకు, అధికారులకు,ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సంపూర్ణ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. అనంతరం సర్పంచ్ నేతృత్వంలో మౌలిక వసతుల కల్పనకై ఒక పటిష్టమైన యాక్షన్ ప్లాన్ తయారు చేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు,వార్డు మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ,ప్రజలు, అన్ని విభాగాల అధికారులు,అధికార సహసిబ్బంది ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ (ఎం ఎస్ ఎం ఈ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టర్గా తేనేటి ఇమ్మానియేలు అభినందనలు



**సామాజిక తెలంగాణ ఏప్రిల్ 24**

మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ వర్కర్స్ బోర్డు (ఎం ఎస్ ఎం ఈ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించనున్న తేనేటి ఇమ్మానియేలు కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం 12:40 గంటలకు విజయవాడ మహానగరంలో నిర్వహించబడే కార్యక్రమంలో గౌరవ ఢిల్లీ పెద్దలు, ముఖ్య అతిథి మురళి మనోహర్ పాండే చేతుల మీదుగా తేనేటి ఇమ్మానియేలు గారు బాధ్యతలు స్వీకరించనున్నారు ఈ సందర్భంగా ఆయనకు పార్టీ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాము.

## ఆర్టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతుఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 24**

నర్సంపేట డిపో కార్మికుడు శంకర్ గౌడ్ ప్రభుత్వ వైఖరికి భయపడి ఆత్మాహుతి చేసుకోవడం ఇది పూర్తగా ప్రభుత్వ హత్యానే. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో ఆర్టీసీ కార్మికుల పాత్ర చాలా కీలకమైనది.కార్మిక జెఏసి 40 రోజుల ముందే సమ్మె నోటీసులు ఇచ్చిన ప్రభుత్వం స్పందించక పోవడంతో వారు సమ్మెకు వెళ్తే అది పరిష్కరించాల్సింది పోయి ఇది హరీష్ రావు చేస్తున్న కుట్ర అని మంత్రి చెప్పడం దుర్మార్గపు చర్య,ప్రజా సమస్యల పరిష్కారం కోసం మా బిఆర్ఎస్ పార్టీ,కేటీఆర్,హరీష్ రావు లు ఎల్లప్పుడు పోరాడుతూనే ఉనటారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకోవాలని ప్రభుత్వం చట్టం కూడా తీసుకొచ్చింది ఈ ప్రభుత్వం వారికి అపాయింటెడ్ డేట్ ఇచ్చి దాన్ని అమలు చేస్తే సరిపోతుంది.ఈ రోజు ఆర్టీసీలో అన్ని ఎలక్ట్రికల్ బస్సులు తెస్తే వాటిని ప్రయివేటు వారికి అప్పజెప్పడం వలన కార్మికులు అయోమయంలో పడ్డారు,కార్మికులు సమ్మెకు పోతే వారి స్థానంలో కొత్త వారిని నియమిస్తామని ప్రకటనలు ఇవ్వడం ఆందోళనలకు గురి చేస్తున్నది.వారు గొంతెమ్మ కోరికలు కొరడం లేదు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయమంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వంమే ఆదుకోవాలని డిమాండ్,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్,నాయకులు యస్.గోపాల్,పాల్గొన్నారు

## నూతన వదువరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

మెదక్ జిల్లా టేక్మాల్, చంద్రకళ ఫంక్షన్ హాల్ లో అరుణ వివాహం ప్రవీణ్ జేమ్స్ దంపతులు , ఆశీర్వదించిన. టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ ,టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షులు నిమ్మ రమేష్ మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మజహర్ , మెదక్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి అశీల సాగర్, ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య , జోగిపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్ గౌడ్ ,మాజీ సర్పంచ్ కులపల్లి పాపయ్య , తలారి అశోక్, సోలాపూర్ రాజు, గుమ్మడి లక్ష్మణ్ , శివ , తదితరులు పాల్గొన్నారు

## భగీరథ మహర్షి జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతి నిధి**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామ మరియు వెంకటాపూర్ గ్రామ ఉప్పర సగర బంధువులతో కలిసి మండల టేక్మాల్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ తీసి మరియు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం టేక్మాల్ మండల అధ్యక్షులు ఉప్పరి నవీన్ సగర మరియు ఎల్లంపల్లి గ్రామ అధ్యక్షులు ఓంకార్ మాట్లాడుతూ తపస్వి శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి తన కఠోర దీక్షతో ద్వివిపై ఉన్నటువంటి గంగను తన కఠోరమైన తపస్సుతో గంగను భూమి పైకి తెచ్చాడని అంతేకాకుండా పరోపకారానికి, దీక్షాదక్షతలకు మారుపేరు. సగర చక్రవర్తి మనుమడైన ఆయన, కపిల మహర్షి శాపానికి గురై భస్మమైన తన పూర్వీకుల (60 వేల మంది సగర పుత్రులు) ఆత్మలకు మోక్షం కల్పించడానికి, ఆకాశ గంగను భూమిపైకి తీసుకురావడానికి కఠోర తపస్సు చేశాడు. శివుని అనుగ్రహంతో గంగను భూమికి తెచ్చి, తన పూర్వీకుల అస్థికలను పవిత్రం చేసి, వారికి ఉత్తమ గతులు కల్పించాడని మరియు నాటి కాలంలో ఉప్పర సగర ల పాత్ర చారిత్రాత్మక కట్టడాలలో గాని ఇంజనీర్ విభాగంలో గాని అత్యుత్తమ పాత్ర ఉందని అన్నారు ఉప్పర్లకు అదేవిధంగా సగరు ఉప్పర జాతిని బీసీ డీ నుండి బీసీఏలోకి ఇప్పుడున్నటువంటి ప్రభుత్వమే గాని ముందు ముందు వచ్చే ప్రభుత్వాలే గాని బీసీఏలో కలపాలని అన్నారు ఈ కార్యక్రమంలో సగర సంఘ మండల్ అధ్యక్షులు నవీన్ గ్రామ అధ్యక్షులు ఓంకార్ ఉపాధ్యక్షులు సాయిలు కార్యదర్శి ఆగమయ్య మెంబర్స్ నగేష్ ఆనంతులు సాయిలు పండరి ప్రవీణ్ మరియు ఉప్పర సగర బంధువులు పాల్గొన్నార

# అంగరంగ వైభవంగా ఇల్లందు మాజీ మున్సిపల్ పాలకవర్గ సభ్యుల గెట్ టుగెదర్

**తెలంగాణ ఏప్రిల్ 24**
ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం 2014--2019 కాలానికి చెందిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గెట్ టుగెదర్ కార్యక్రమం అంగరంగ వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో మేడారం సమ్మక్క సారక్క సన్నిధిలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆనాటి ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ అభివృద్ధికి దాదాపు 120 కోట్ల నిధులు మంజూరై చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులు గుర్తుచేసుకున్నారు. ఆ కాలంలో చేపట్టిన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల పనులు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొంటూ అప్పటి పాలకవర్గం సమిష్టి కృషిని స్మరించారు.కలిసి పనిచేసిన రోజుల్లో ఎదుర్కొన్న అనుభవాలు, అభివృద్ధి పనుల అమలు సమయంలో ఎదురైన సవాళ్లు, ప్రజల సహకారం వంటి అంశాలను పరస్పరం చర్చించుకుంటూ సభ్యులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆ కాలంలో ప్రజల విశ్వాసంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పట్టణ రూపురేఖలను మార్చాయని, ఆ జ్ఞాపకాలు ఇప్పటికీ స్ఫూర్తినిస్తాయని





అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సభ్యుల మధ్య ఉన్న స్నేహభావం, అనుబంధం మరింత బలపడింది.ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ తో పాటు మిగతా మాజీ కౌన్సిలర్ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి కౌన్సిలర్ బృందం మొత్తం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభ్యులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ భవిష్యత్తులో కూడా ఇలాంటి గెట్ టుగెదర్ కార్యక్రమాలు తరచూ నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమం మొత్తం స్నేహపూర్వక, ఆనందభరిత వాతావరణంలో సాగి పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, శంకర్ పల్లి కమీషనర్ అంజన్ కుమార్, మాజీ కౌన్సిలర్లు రవి నాయక్, పర్రె స్వర్ణలత, బాధావత్ సరోజ, తులసిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ సెట్ కార్ ను కలిసిన మనియార్పల్లి సర్పంచ్.



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 24.**
నారాయణఖేడ్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ నాగేశ్ సెట్ కారూ ను మానియార్పల్లి సర్పంచ్ రాజ్ కుమార్ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో మోహన్ రెడ్డి, షఫీ యుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.
.

# కల్వచర్లలో ఘనంగా శ్రీ సత్యసాయి ఆరాధనోత్సవాలు

**-101 నిమిషాల భజన, నారాయణ సేవ, అమృత కలశాల పంపిణీ**



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ కల్వచర్ల న్యూస్**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధి చెందిన ఏప్రిల్ 24ను పురస్కరించుకుని కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు శ్రీ సత్యసాయి ఆరాధనోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బస్టాండు వద్ద గల సాయినిలయంలో 101 నిమిషాల పాటు స్వామినామ కీర్తన భజన కార్యక్రమం ఆధ్యాత్మికంగా జరిగింది. అనంతరం ఉమామహేశ్వర ఆలయంలో హనుమాన్ దీక్షాపరులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం ఓంకారంతో సుప్రభాతం, నగర సంకీర్తన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణ సేవలో భాగంగా ఇద్దరు నిరుపేద మహిళలకు నిత్యావసర వస్తువులతో కూడిన అమృత కలశాలను అందజేశారు. అలాగే వారసంతలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టారుఈ కార్యక్రమాల్లో లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు, భజనపరులు బండారి సదానందం, వేగోలపు కృష్ణస్వామి, పడాల శ్రీనివాస్ గౌడ్, గంట మాధుసూదన్ రెడ్డి, బండి రాజయ్య, బూస కనకయ్య, చంద్రయ్య నేత, మునిగాల శ్రీనివాస్ రెడ్డి, రేండ్ల రమేష్, తాటి రవీందర్, సత్యసాయి సేవాదళ్ సభ్యులు చౌడవరపు లింగమూర్తి దంపతులు, శరవణన్- కవిత దంపతులు, కాంటేవాడ బుగ్గాజి, శివసాయి, కాసర్ల రాజమహేందర్ రెడ్డి, కొలిపాక సారయ్య, కొండ సమ్మయ్య, సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి, రావికంటి లక్ష్మీనారాయణ, పుల్లూరి అన్వేష్, నూక వాణి, రెయిన్ బో స్కూల్ టీవీ నీలం పద్మనాభం దంపతులు, రేండ్ల వెంకటనారాయణ, బాలసాని సతీష్, కల్వచర్ల శివరామకృష్ణ భజన మండలి, సత్యసాయి సేవాదళ్ సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.బాబా బోధించిన ప్రేమ, సేవ, సత్యం సందేశాలను ఆచరిస్తూ ఆరాధన దినోత్సవాన్ని నిర్వహించినట్లు కన్వీనర్ నూక రమేష్ తెలిపారు.

# ప్రజలకు తెలిసేలా వాస్తవాలను ప్రచురించాలి

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్,మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ఏప్రిల్ 24, (సామాజిక తెలంగాణ):**
మీడియా సంస్థలు ప్రజలందరికీ వాస్తవాలు తెలిసేలా వార్తలు ప్రచురించాలని జిల్లా కలెక్టర్, మంచిర్యాల జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి,జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్ మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికలు,న్యూస్ చానళ్లు ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని తెలిపారు.2026-28 సంవత్సరాలకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు 252, ఆర్.టి. 103 ప్రకారం అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడంలో కమిటీ ప్రభుత్వ ఉత్తర్వుల మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. సరైన గుర్తింపు,అర్హత





లేనివారు పాత్రికేయులుగా చలామణి కావడంతో అసలైన పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్



దృష్టికి తీసుకురాగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రిడిటేషన్ కోసం ఆన్ లైన్ లో అందిన దరఖాస్తులను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అల్లువెల్లి రమేష్ రెడ్డి, గొల్లపల్లి సిద్ధార్థ,పార్వతి సురేష్ కుమార్,దేగ సత్యనారాయణ, మొహమ్మద్ ఇమాద్ ఉద్దీన్,రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి,అయినంపూడి నవీన్ కుమార్,గొల్లన నరేష్, బెక్కం సదానందం, మొదంపురం సంతోష్, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది కొల్లూరి సంపత్ కుమార్,జి.రవితేజ,మంత్రి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో పల్లెలే పట్టు గొమ్మలు

**-కట్టా లక్ష్మీ-వెంకట్ రెడ్డి అడ్లూరు సర్పంచ్**




**శాలిగౌరారం, ఏప్రిల్ 24,(సామాజిక తెలంగాణ):-**
దేశ అభివృద్ధిలో పల్లెలే పట్టు గొమ్మలు అని అడ్లూరు గ్రామ సర్పంచ్ కట్ట లక్ష్మి-వెంకట్ రెడ్డి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో ని అడ్లూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ కట్ట లక్ష్మి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి పల్లెలే పట్టుగొమ్మలని,గ్రామ ప్రజల భాగస్వామ్యం తో అడ్లూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి చింత నరేందర్,వార్డు సభ్యులు మత్స్యగిరి,వెంకన్న అనసూర్య,జానమ్మ,సైదులు నాయకులు దొనకొండ అంజయ్య,దానబోయిన మదార్,వెంకన్న,శ్రీను,ఉప్పలయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహ్మద్ అబ్దుల్ జవాద్ అహ్మద్ కు వలీమా శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



**బషీర్ బాగ్, ఏప్రిల్ 24 (సామాజిక తెలంగాణ) :**
జూనియర్ అసిస్టెంట్ మహ్మద్ అబ్దుల్ జవాద్ అహ్మద్ వలీమా వేడుక మీరాలం ట్యాంక్లోని ఏంజే ఫంక్షన్ ప్యాలెస్ లో జరిగింది. ఈ సందర్భంగా, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టిఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్కుమార్ హాజరై మహ్మద్ అబ్దుల్ జవాద్ అహ్మద్ వలీమా శుభాకాంక్షలు తెలిపారు. ఎం.టి.యు ప్రెసిడెంట్ మొయిన్, టీచర్ యూనియన్ లీడర్ మన్సూర్ అలీ, ఫజల్, ఉస్మాన్, సమద్, శ్రీ అక్బర్ హుస్సేన్, శ్రీ జుల్ఫేకర్లు ఘనంగా సత్కరించి వలీమా శుభాకాంక్షలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-తహసిల్దార్ వరప్రసాద్**





**జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో (ఫ్రీూా) ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. దళారులకు అమ్మి నష్టపోవద్దని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సరైన ధరతో పాటు పారదర్శకత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్పీఓ చైర్మన్ కుంభాల రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్, మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య లింగంపల్లి గంగాధర్.ఉపసర్పంచ్ రాపల్లి మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్,మరియు పుప్పాల గజేందర్ వార్డు సభ్యుడు బైండ్ల విశాల్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చిర్రా రవీందర్ యాదవ్

**వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామి వారిని దర్శించుకున్న శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు**

**శ్రీవారి సేవలో పాల్గొని ప్రత్యేక మొక్కులు చెల్లింపు**

**జగిత్యాల నుంచే కాంగ్రెస్ పతనం మొదలు**

**ప్రజలే చిత్తు చిత్తుగా ఓడించేందుకు సిద్ధం**

**అభివృద్ధి చేయడంలో సీఎం రేవంత్ విఫలం**

**కేటీఆర్ చేసిన అభివృద్ధే చిరస్థాయిగా నిలుస్తుంది**

**సీఎంగా కేసీఆర్ ను చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు**



సామాజిక తెలంగాణ ప్రతినిధి
శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం తిరుమల శ్రీవారిని భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థ ప్రసాదాలను వేద పండితులు చిర్రా రవీందర్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయేది భారాస ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. జగిత్యాల సభతో కాంగ్రెస్ ఓటమి మొదలైందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలే చిత్తు చిత్తుగా ఓడించే పరిస్థితులు ముందు ముందు ఉన్నాయన్నారు. భారాస అధినేత కేసీఆర్ ను మరోసారి ప్రజలు సీఎంగా చూడాలని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ ను అభివృద్ధి చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని మండిపడ్డారు. భాగ్యనగరం ప్రతిష్టతను దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసిన అభివృద్ధే చిరస్థాయిగా నిలుస్తుందని, ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంక్ సాధించేలా సిబ్బంది పని చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.




ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
శానిటేషన్ విభాగంలో పని చేస్తున్న డ్రైవర్లు, పారిశుధ్య సిబ్బందితో శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు నిర్వర్తించే సమయంలో రక్షణ కల్పించే తొడుగులు ధరించాలని అన్నారు.వేసవికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని అన్నారు.ఎండాకాలంలో సమయ మార్పుపై ఆలోచిస్తున్నామని అన్నారు. స్పెషల్ డ్రైవ్ లో అధికారులు ,శానిటేషన్ సిబ్బంది సమర్థంగా సేవలందిస్తున్నారని అభినందించారు. డ్రైవర్లు, డ్రైన్ క్లీనర్ లు , జవాన్లు చక్కగా పని చేస్తూ లక్షల రూపాయలు నగర పాలక సంస్థకు ఆదా చేస్తున్నారని అన్నారు.డ్రైవర్లు తమ వాహనాలను మంచి కండిషన్ లో శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంధన పొదుపు పాటించాలని అన్నారు.ప్రతి వాహనం నిత్యం కనీసం 250 ఇండ్లనుండి సేకరించడంతో పాటు రెండు సార్లు డంపింగ్ యార్డ్ కు వెళ్లాలని అన్నారు. చెత్త బండి వచ్చిందని ప్రజలను అప్రమత్తం చేయడానికి వాహనాల మైక్ లు పని చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్.ఇ. గురువీర, ఇ .ఇ . పి.వి.రామన్, డి.ఇ. శాంతి స్వరూప్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ , జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి.మండలంలోని.ఆత్మకూరు,ఆత్మనగర్,ఎ.ఎస్.ఆర్ తండా,మెట్ల చిట్టాపూర్,మేడిపల్లి సతక్కపల్లి గ్రామాలలో నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు కూన గోవర్ధన్,తహశీల్దార్ నీతా మేడం ప్రారంభించారు.మార్కెట్ కమిటీ చైర్మెన్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలలో అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని,కేంద్ర నిర్వాహకులు నిబంధనల ప్రకారం కొనుగోళ్లు జరపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజారాం, విజయ, సురేందర్, అరుణ, రాజేష్, మహేందర్ రెడ్డి,ఉపసర్పంచులు, వ్యవసాయ మార్కెట్ సమితి సంచాలకులు లింగారెడ్డి రెవెన్యూ పర్యవేక్షకులు ఉమేష్, సమూహ సమన్వయకర్తలు సూరయ్య,అశోక్, సురేఖ, వెంకటరమణ,గ్రామ పంచాయతీ అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,వ్యవసాయ విస్తరణ అధికారి భూమేష్ ,గ్రామాల రైతులు, గ్రామసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్ల పంపిణీ చేసిన శ్రీనిధి



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ధనుర గ్రామ రాజా యూత్ అధ్యక్షులు రాజు కూతురు శ్రీనిధి జన్మదిన సందర్భంగా శుక్రవారం వృద్ధులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. శ్రీనిధి జన్మదిన సందర్భంగా గ్రామంలోని పలువురి వృద్ధులకు పండ్లతో పాటు బిస్కెట్లు చల్లని పానీయాలు అందించారు. వృద్ధులు శ్రీనిధికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఇందులో రాజా యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

**-మార్కెట్ చైర్మన్ రేఖ బాబు రావ్**



భువనగిరి,రూరల్ ఏప్రిల్ 24 సామాజిక తెలంగాణ
భువనగిరి మండలం అనాజిపురం,రెడ్డి నాయక్ తండ,పచ్చర్లబోడుతండా, సూరేపల్లి,ఆకు తోట బావి తండ,బొల్లేపల్లి,నందనం, నమాత్ పల్లి,గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన. భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేఖ బాబు రావుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని,రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెప్పారు.కనీస మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ,రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా,మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.వైస్ ప్రసిడెంట్ చుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు.. డిమాండ్లు నెరవేర్చాలంటూ ప్రభు డిమాండ్





సామాజిక తెలంగాణ పత్రిక హుజురాబాద్ 24 ఏప్రిల్
హుజురాబాద్ నియోజకవర్గంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గత మూడు రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెలో భాగంగా హుజురాబాద్ బీఎస్పీ నాయకులు స్థానిక ఆర్టీసీ డిపో వద్ద దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 32 డిమాండ్లలో ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లా నర్సంపేట్ డిపోలో మృతి చెందిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డే సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్, నియోజకవర్గ నాయకులు వేల్పుల మల్లేష్, మారపల్లి మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో మీ పిల్లలపై ఓ కన్నేయండి

**-సెలవుల్లో ఆడుకొనేందుకు నీటి వనరుల వైపు వెళ్లకుండా చూడాలి..**

**-పిల్లలకు ఇంటి చుట్టు పక్కల, మైదాన ప్రాంతాల్లోనే ఆడుకొనేలా అవగాహన కల్పించాలి..**


**-చెరువులు, బావులు వంటి ప్రమాదకరమైన నీటి ప్రదేశాలకు వెళ్లకుండా పెద్దల పర్యవేక్షణలో ఉంచాలి..**

**-బేర్ ఖాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బంధం గణేష్**



(సామాజిక తెలంగాణ న్యూస్)
కేశంపేట్ మండల్ బైర్ఖాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బంధం గణేష్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు, పిల్లలు ఉత్సాహంగా ఆడుకునేందుకు బయటకు వెళుతుంటారు. ఈ సమయంలో గ్రామాలకు, పట్టణాలకు సమీపంలోనే ఈ చెరువులున్నాయి. వారు నిండిన చెరువుల వద్దకు వెళ్లే అవకాశం ఉంది.. పిల్లలు ఎండ తీవ్రత వలన ఎక్కువగా బయటకు రావద్దని చెరువుల బావుల వద్దకు ఈతకు వెళ్లకూడదని తల్లిదండ్రులు నిరంతరం పిల్లలపై పర్యవేక్షణ ఇలా చూడాలని తల్లిదండ్రులు పిల్లను ఓ కంట కనిపెడుతూ ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు..

## బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించిన టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సతీమణి





ఏప్రిల్ 24 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)
యువనేత సికింద్రాబాద్ డిసిసి జనరల్ సెక్రెటరీ ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బల్కంపేట రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించారు టిపిసిసి జనరల్ సెక్రెటరీ తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులు ముందుగా ప్రధాన అర్చకులు రేణుక ఎల్లమ్మ సన్నిధిలో ఆయన గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు అనంతరం ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ తన స్వగృహంలో పటేల్ రమేష్ రెడ్డికి మధ్యాహ్నవేళలో కమ్మని భోజన ఏర్పాట్లు చేశారు ఇరువురు పార్టీ అంశాలపై పలు విషయాలు చర్చించుకున్నారు సనత్ నగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అంచలంచలుగా పార్టీని బలోపేతం చేయాలని శ్రీకాంత్ గౌడ్ ని కోరారు

# ఉపాధి హామీలో పూర్వ పద్ధతిని కొనసాగించాలని సంతకాల సేకరణ


**-పథకం పేరు మార్చితే ఉద్యమం తప్పదు.**
**-తుమ్మ రాజశేఖర్ రెడ్డి హెచ్చరిక.**





**నరసింహుల పేట సామాజిక తెలంగాణ జిల్లా మహబూబాబాద్**
మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరు మార్చి చట్టంలో అనేక రకాల మార్పులు తీసుకువచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ కేకేసి తెలంగాణ జాయింట్ సెక్రెటరీ తుమ్మ రాజశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నరసింహుల పేట మండలంలో నర్సింహులపేట జయపురం బొజ్జన్నపేట రూపుల తండా లోక్య తండా గోపా తండా గ్రామపంచాయతీలలో స్వయంగా ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి సమస్యలను తెలుసుకొని చట్టాన్ని మార్చాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కేకేసి జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అనేక రకాల కార్మిక చట్టాలను కార్మిక లోకాన్ని అణిచివేచి విధంగా వ్యవహార ధోరణి ఉందని ఈ సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. గ్రామాల్లో సిగ్నల్ వ్యవస్థలు సరిగ్గా లేక సాంకేతిక ఇబ్బందులు జరుగుతున్నాయని కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పూర్వ పద్ధతిని తీసుకువచ్చి ఉపాధి హామీ పథకంలో కూలీలకు న్యాయం జరిగే విధంగా యంత్ర పరికరాలకు కూడా చార్జ్వ్వాలనీ డిమాండ్ చేశారు. గాంధీ పేరు మీదుగా ఉన్న పథకాన్ని మతం పేరుతో పేరు మార్చి అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మైనారిటీ సెక్రటరీ అబ్దుల్ ఖాదర్ జిలాని కన్వీనర్ కరీం మండల అధ్యక్షుడు జినుకల రమేష్ సర్పంచులు పెద్దమముముల యకయ్య నెలుకర్తి రేణుక పల్లెల విజయ రాణి లచ్చు నాయక్ జ్యోతి రాజేందర్ నాయక్ కాంగ్రెస్ వివిధ గ్రామాల నాయకులు క యాకయ్య దోమల యాదగిరి కొంపెల్లి యకయ్య గాడి పెల్లి శ్రీనివాస్ రవి నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారుఉపాధి హామీలో పూర్వ పద్ధతిని కొనసాగించాలని సంతకాల సేకరణ కార్యక్రమం...
పథకం పేరు మార్చితే ఉద్యమం తప్పదు...
**తుమ్మ రాజశేఖర్ రెడ్డి హెచ్చరిక....**
మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరు మార్చి చట్టంలో అనేక రకాల మార్పులు తీసుకువచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ కేకేసి తెలంగాణ జాయింట్ సెక్రెటరీ తుమ్మ రాజశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నరసింహుల పేట మండలంలో నర్సింహులపేట జయపురం బొజ్జన్నపేట రూపుల తండా లోక్య తండా గోపా తండా గ్రామపంచాయతీలలో స్వయంగా ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి సమస్యలను తెలుసుకొని చట్టాన్ని మార్చాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కేకేసి జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అనేక రకాల కార్మిక చట్టాలను కార్మిక లోకాన్ని అణిచివేచి విధంగా వ్యవహార ధోరణి ఉందని ఈ సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. గ్రామాల్లో సిగ్నల్ వ్యవస్థలు సరిగ్గా లేక సాంకేతిక ఇబ్బందులు జరుగుతున్నాయని కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పూర్వ పద్ధతిని తీసుకువచ్చి ఉపాధి హామీ పథకంలో కూలీలకు న్యాయం జరిగే విధంగా యంత్ర పరికరాలకు కూడా చార్జ్వ్వాలనీ డిమాండ్ చేశారు. గాంధీ పేరు మీదుగా ఉన్న పథకాన్ని మతం పేరుతో పేరు మార్చి అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మైనారిటీ సెక్రటరీ అబ్దుల్ ఖాదర్ జిలాని కన్వీనర్ కరీం మండల అధ్యక్షుడు జినుకల రమేష్ సర్పంచులు పెద్దమముముల యకయ్య నెలుకర్తి రేణుక పల్లెల విజయ రాణి లచ్చు నాయక్ జ్యోతి రాజేందర్ నాయక్ కాంగ్రెస్ వివిధ గ్రామాల నాయకులు క యాకయ్య దోమల యాదగిరి కొంపెల్లి యకయ్య గాడి పెల్లి శ్రీనివాస్ రవి నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారి పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 24 ఏప్రిల్**
జమ్మికుంట పట్టణ పరిధిలోని రామన్నపల్లిలో మేడిపల్లి వాసు కుమార్తె తొలి పుట్టినరోజు వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ చిన్నారి ఆయురారోగ్యాలతో, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంటాజ్ అలీ జావీద్ , స్థానిక కౌన్సిలర్ కొలకాని రాజు, శ్రీనివాస్, చింటూ, సలీం తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు వేడుక కుటుంబ సభ్యులు, అతిథుల సమక్షంలో ఆత్మీయంగా జరిగింది.

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రమేష్ యాదవ్ నియామకం



**చింతపల్లి,ఏప్రిల్24 (సామాజిక తెలంగాణ) చింతపల్లి....**
చింతపల్లి మండల మాజీ బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్ ని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శివర్ల రమేష్ యాదవ్‌ను పార్టీ ఉన్నత నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్లుగా పని చేస్తానని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని రమేష్ యాదవ్ పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కిసాన్ మోర్చా బలోపేతానికికృషి చేస్తానని చెప్పారు. తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, కార్యదర్శి తూటపల్లి రవి కుమార్, జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నియామకంతో పార్టీ తనపై మరింత బాధ్యత ఉంచిందని, ఆ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని రమేష్ యాదవ్ స్పష్టం చేశారు.

## మొక్కలు నాటిన మమతల కోవెల హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులు




**హైదరాబాద్, ఏప్రిల్ 24, సామాజిక తెలంగాణ:-**
ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని మమతల కోవెల హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ అధ్యక్షురాలు కె మమత ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ పచ్చదనం పెంచడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. వర్షాలు కురుస్తాయి తద్వారా పశు, పక్షాదులు, మనుషులు సమస్త జీవకోటి సుభిక్షంగా ఉండగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. పెరటి తోటలు, మిద్దె తోటలు పెంచుకోవాలి అని సూచించారు. సలహాలు సూచనల కోసం తమ సంస్థ ప్రతినిధులను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

## ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన సర్పంచ్



**సామాజిక తెలంగాణ ప్రతినిధి రాజు ఏప్రిల్ 24**
వేసవి తాపం,ఎండ వేడికి వడ దెబ్బ తగిలి శరీరం నీరసించి అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహ్మదాపూర్ గ్రామ సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్,ఉప సర్పంచ్ శ్రీనివాస్ చేతులమీదుగా ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న ఎండలకు వడ దెబ్బ తగిలే ఆస్కారం ఉన్నందుకు అవసరం అయితే తప్ప బయటకు రావొద్దని,ఏమైనా పనులు ఉంటే ఉదయం సాయంత్రం వేళల్లో చేసుకోవాలని ప్రతిఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, ఆశ వర్కర్ పద్మ,ఫీల్డ్ అసిస్టెంట్ అంజి,ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## అయిజ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా సాగింది





**సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24**
అయిజ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా సాగింది. మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ నేతృత్వంలోని ప్యానెల్ అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగిన అభ్యర్థులకు వ్యతిరేకంగా లేకపోవడంతో, ఎన్నికల అధికారులు వారందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. కో ఆప్షన్ సభ్యులుగా సువర్ణ మల్లికార్జున రెడ్డి (జనరల్ మహిళా),మౌలా (మైనార్టీ) కటికే శంషాద్ బేగం (మైనార్టీ మహిళా) నాగన్న గౌడ్ (జనరల్ స్థానం) ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి , ఎమ్మెల్యే విజయుడు సూచించిన అభ్యర్థులకే పట్టాభిషేకం జరగడం గమనార్హం. వీరి మార్గనిర్దేశనంలో పార్టీ శ్రేణులన్నీ ఏకతాటిపైకి వచ్చి ఈ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాయి. ఈ గెలుపుతో అయిజ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ పట్టు మరోసారి సుస్థిరమైంది. అధికారుల సమక్షంలో ధ్రువీకరణ మున్సిపల్ కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. మేనేజర్ అశోక్ రెడ్డి కూడా పాల్గొని ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు చైర్మన్ సీఎం సురేష్ , వైస్ చైర్మన్ మాల నర్సింహులు , తోటి కౌన్సిలర్లు జ్యోతి , మహేశ్వరి , సరోజమ్మ , పద్మ , నరసమ్మ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే తలసాని



**ఏప్రిల్ 24 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**
మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించారు. సనత్ నగర్ లోని ౫౫ కి చెందిన లాలూ, ఉమేష్ లు ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం వారి నివాసాలకు వెళ్ళి పార్థీవ దేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, సమి ఉల్లా, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు


## నల్లంపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు





**సామాజిక తెలంగాణ ప్రతినిధి రాజు ఏప్రిల్ 23**
సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళు ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఇళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. నల్లంపల్లి గ్రామంలో తొలి విడత కింద 15 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక ఇందిరమ్మ కమిటీ ద్వారా ఎంపిక చెయ్యడం జరిగిందని, ఎలాంటి రాజకీయ జోక్యం లేదని స్పష్టం చేశారు. నీరుపేదా ఐన లబ్దిదరుడు ప్రభుదాస్ మాట్లాడుతు నేను చాలా రోజుల నుండి కలకన్నా నా సొంతింటి కల నెరవేరిందని నేను ఎల్లపుడు కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనరసింహ గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అర్హులై ఉండి ఇంకా ఇల్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని, వారికి తదుపరి విడతలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పటేల్ , నల్లంపల్లి సోసైటీ తాజా మాజీ చైర్మన్ నాగిశెట్టి పటేల్, ఉపసర్పంచ్ కల్పన రమేష్, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మనయ,వార్డు సభ్యులు, గోపాల్ బగిలి సిద్దన్న పటేల్, ప్రసాద్, గోపాల్, శామాయ, ప్రభుదాస్ కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్టీకర్ బొడ్మట్పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప గారి సోదరుడు వినోద్ కుమార్ వివాహ వేడుకకు హాజరయ్యారు. మంత్రివర్యులు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ , టేక్మాల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సుబేదార్ మణికిషన్ , బొడ్మట్పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప , టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ , మెదక్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మజహార్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగర్ , పోలీస్ కృష్ణ , టేక్మాల్ మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య గారు, టేక్మాల్ టౌన్ అధ్యక్షులు కిషోర్ , పులి సత్యం , ఉప్పు బసవరాజ్ , టేక్మాల్ ఉప సర్పంచ్ శంకరయ్య , కుమ్మరి ధనుజయ్య మరియు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుక ఆనందోత్సాహ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, సర్పంచ్ తలారి అవినాష్, మాధవి నాగభూషణ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వార్డ్ మెంబర్ గడ్డం గోపాల్, చాకలి శివశంకర్, ఆందోల్ విట్టల్, మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమం మా ధ్యేయంగా బాధ్యతలు చేపట్టిన


**-ఐజ ఎస్ ఐ కే.టి మల్లేష్**




సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ నందు ఐజ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో ఎస్సై మల్లేష్ విలేకరుల సమావేశం సమావేశంలో మాట్లాడుతూ. ప్రజల సంక్షేమ ధ్యేయం ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అంతే కాకుండా ఐజ పురవీధుల్లో ఎక్కడైతే సీసీ కెమెరాలు అత్యవసరము గుర్తించి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మైనర్ బాలురు వాహనాలు నడిపిన యెడల వారి తల్లిదండ్రులపై చర్యలు చర్యలు తీసుకోబడతాయని సూచించారు . వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని పేర్కొన్నారు. వేసవి సెలవులలో ఈత కోసం వెళ్లే బాలురు తగు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఐజ పట్టణ వాసులకు ప్రధాన సూచన ఏమనగా వేసవి సమయాలలో ఎక్కడన్నా విహారయాత్ర ,వారం రోజులు ఊర్లకు వెళ్లేవాళ్లు తప్పకుండా తమకు సమాచారం అందించాలని దొంగల బెడద నుండి రక్షించుటకు అవకాశం ఉంటుంద అని మీడియా సమావేశంలో పేర్కొన్నారు .

## మరణానంతరం ఇద్దరికి వెలుగునిచ్చిన కుసుమ శ్రీనివాస్.. కుటుంబం గొప్ప నేత్రదానం






సామాజిక తెలంగాణ పత్రిక । జమ్మికుంట । ఏప్రిల్ 24

ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన జమ్మికుంట టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుసుమ శ్రీనివాస్ మరణానంతరం కూడా మానవత్వాన్ని చాటుతూ ఇద్దరికి వెలుగునిచ్చే మహోన్నత కార్యానికి ఆయన కుటుంబ సభ్యులు శ్రీకారం చుట్టారు. శ్రీనివాస్ నేత్రాలను హైదరాబాద్‌లోని ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా జమ్మికుంట టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కనుకుంట్ల మహేశ్వర్ ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. శ్రీనివాస్ భార్య కుసుమ ఇందిర, కుమారుడు రంజిత్, కుమార్తె రంజితతో పాటు కుటుంబ సభ్యులు, సోదరులు నేత్రదానానికి అంగీకరించి ఈ సేవా కార్యక్రమానికి ముందుకు రావడం పలువురి ప్రశంసలు అందుకుంది. మరణానంతరం కూడా మరొకరి జీవితాల్లో వెలుగులు నింపే నేత్రదానం ద్వారా కుసుమ శ్రీనివాస్ మానవత్వానికి నిదర్శనంగా నిలిచారని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటన సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

# సంక్షోభంలో చేనేత రంగం
# రాజకీయ చైతన్యంతోనే పరిష్కారం సాధ్యం

**-ముఖ్య అతిథులుగాలి ఎల్ రమణ ఎమ్మెల్సీ**
**- మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరావత్రి అనిల్ కుమార్**
**- మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు**
**-మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు**
**రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు**





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 24

ఉమ్మడి నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌లో నిర్వహించిన చేనేత హక్కుల సాధన సభలో వక్తలు చేనేత రంగం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను స్పష్టంగా వెలుగులోకి తీసుకువచ్చారు. పద్మశాలి సమాజం అభివృద్ధి కోసం రాజకీయ చైతన్యం అత్యవసరమని పిలుపునిచ్చారు. జనాభా ఉంది కానీ, ప్రాతినిధ్యం లేదు… అందుకే బడ్జెట్ లేదు! అనే వాక్యం సభలో ప్రధానంగా ప్రతిధ్వనించింది. పద్మశాలి సమాజం రాజకీయంగా వెనకబడటం వల్లే చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి సరైన రీతిలో చేరడం లేదని వక్తలు అభిప్రాయపడ్డారు. చేనేత రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముడి సరుకుల ధరలు పెరగడం, సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం, మధ్యవర్తుల ఆధిపత్యం పెరగడం వంటి అంశాలు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇకపై మౌనం కాదు… రాజకీయంగా చైతన్యంతో ముందుకు రావాల్సిన సమయం వచ్చింది సభలో ప్రధాన పిలుపులు: చేనేతను కాపాడుదాం మన హక్కులను సాధించుకుందాం చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక విధానాలు తీసుకురావాలని, పద్మశాలి సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈ ఉద్యమం కేవలం ఒక వృత్తి కోసం కాదు… ఇది ఒక సమాజ గౌరవం, ఆత్మగౌరవం కోసం సాగుతున్న పోరాటం! చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా చేనేత హక్కుల సాధన సభ ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్
## ఆత్మార్పణం -ప్రభుత్వ ద్వంద్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం

**- డా. చిలకల శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర పిఎసి సభ్యుడు, బీసీవై పార్టీ.**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 24

నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ గారి ఆత్మార్పణం అత్యంత హృదయ విదారకమైన సంఘటన అని బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పీఏసీ సభ్యుడు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఇలా ప్రాణత్యాగం చేయాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరమని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శంకర్ గౌడ్ గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో వారికి ధైర్యం చేకూరాలని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ సంఘటన కేవలం ఒక వ్యక్తి విషాదం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల సమస్యల తీవ్రతను బయటపెడుతుందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం మంచిదికాదని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం, కార్మికుల ఆశలను దెబ్బతీయడం అనేది బాధాకరమని ఆయన అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా అవుట్‌సోర్సింగ్ విధానాలను అమలు చేస్తూ, ఉన్న సిబ్బందిపై విపరీతమైన పని ఒత్తిడి పెంచడం వల్ల ఇలాంటి విషాద సంఘటనలు జరుగుతున్నాయని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిసారి ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు కేవలం నష్టపరిహారం ప్రకటించడం ద్వారా సమస్యను పక్కదారి పట్టించడం అనేది సరైన విధానం కాదని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సమస్యల మూలాలను పరిష్కరించకుండా, కేవలం కంటితుడుపు చర్యలు తీసుకోవడం వల్ల కార్మికుల పరిస్థితి మరింత దిగజారుతోందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ గారి మార్గదర్శకత్వంలో ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన సమస్యలపై పూర్తి అండగా నిలుస్తామని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల కోసం ఎటువంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయబోమని ఆయన తెలిపారు. శంకర్ గౌడ్ గారి కుటుంబానికి తగిన నష్టపరిహారం మాత్రమే కాకుండా, ఒక కుటుంబ సభ్యునికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే, బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ గారి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. చివరగా, శంకర్ గౌడ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి మరోసారి ప్రగాఢ సానుభూతిని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు.

## సంఘాల డబ్బులు పక్కదారిపడితే చూస్తూ ఊరుకోం

**-బుక్ కిపార్స్,విఓఏలకు సర్పంచ్ హెచ్చరిక.**
**-మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేయండి.**
**-సర్పంచ్ మాలి.శివకుమార్ రెడ్డి.**




సామాజిక తెలంగాణ దోమ మండలం ఏప్రిల్ 24

దోమ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామ అభివృద్ధి అంశలపై చర్చించారు. అనంతరం మహిళా సంఘాల పని తీరుపై విఓఏలపై సర్పంచ్ శివకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల లోన్లు కట్టడంలో పూర్తిగా అలసత్వం వహిస్తున్న బుక్ కిపార్స్ తీరుపై మండిపడ్డారు. దోమ గ్రామానికి చెందిన కొందరు వీఓఏలు లోన్ సంఘాల డబ్బులు కడతమని చెప్పి తన స్వంత అవసరాలకు వాడుతూ లోన్లు ఎగ్గొడుతున్న వారిపై ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని సూచించారు. మహిళా సంఘాలను, సభ్యులను నిరుగార్చే ప్రయత్నం చేసిన అట్టి డబ్బులను వారి అవసరలకు వాడిన వారిని చూస్తూ ఊరుకునేలేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భీమయ్య మాట్లాడుతూ ప్రతి నెల సంఘం సభ్యుల దగ్గర 200 నుండి 500 వందల వరకు ఫైన్ డబ్బులు వసూలు చేస్తున్నారని అట్టి డబ్బులు ఎక్కడ పోతున్నాయని అన్నారు. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గ్యామ, ఉపసర్పంచ్ కవిత రమేష్ యాదవ్, వార్డ్ మెంబెర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రేగాను పరామర్శించిన గురజాల గోపి రేణుక అక్షర మహిళా మండలి



సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ ఏప్రిల్ 24

.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక. నియోజకవర్గం లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి, పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కరకగూడెంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. – ఇటీవల అస్వస్థతకు గురైన రేగా కాంతారావు హైదరాబాద్‌లో చికిత్స తీసుకుని ప్రస్తుతం స్వగ్రామం కరకగూడెంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.– విషయం తెలుసుకున్న గురిజాల గోపి రాజకీయాలకు అతీతంగా వెళ్లి రేగాతో ఆరోగ్య విషయాలు మాట్లాడారు.– “ఎవరు ఏ పార్టీలో ఉన్నా మానవత్వాన్ని మరువకూడదు” అని గురిజాల అన్నారు.

– రేగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పరామర్శించిన వారిలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, బాడిష పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు. పాల్గొన్నారు ఇది పార్టీలకు అతీతంగా నాయకుల మధ్య ఉన్న సత్సంబంధాలకు ఉదాహరణగా నిలిచింది.

# ఉపాధి హామీ కూలీల దగ్గరికి పోయి బడిబాట కార్యక్రమం నిర్వహించిన గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్



సామాజిక తెలంగాణ ప్రతినిధి రాజు ఏప్రిల్ 24

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం శంషుద్దీన్పూర్ గ్రామ సర్పంచ్ నిరుపేదల పెన్నిధి పేద ప్రజల ఆశాకిరణం నిరంతరం ప్రజాసేవ కోసం పాటుపడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి ఒక్కటి సమస్యలను అంచలంచలుగా నెరవేర్చుకుంటూ గ్రామ ప్రజలచే శభాష్ అనిపించుకుంటూ అందులో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల సహకారంతో ఉపాధి పని చేసిన పని ప్రదేశంలోకి వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు సర్పంచ్ నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుంటే ప్రతి ఒక్క టీచర్ కానీ ఉపాధ్యాయులు కానీ ఎన్నో పరీక్షలు రాసి ర్యాంక్ తెచ్చుకొని డెమో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారు దానివల్ల మన పిల్లలకు చదువు అనేది చాలా ఉపయోగపడుతుంది ప్రైవేట్ స్కూల్లో చదవడం వల్ల డిగ్రీ పెల్ అయినవాలు డెమోలేని టీచర్లు వుండటం వల్ల అటువంటి టీచర్ల వల్ల మన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రభుత్వ పాఠశాల లో పిల్లలను చేర్పించి మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవాలని గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ తెలిపారు ఫ్రీగా బస్సు వస్తుందంటే జనాలు ఎగబడి ఎక్కుతున్నారు మరి అలాంటిది ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ పిల్లలను తల్లిదండ్రులు చేర్పించడం లేదు అంటే ఒక బస్సు డ్రైవర్ మీద ఉన్న నమ్మకం స్కూల్ ఉపాధ్యాయుల మీద టీచర్ల మీద లేదా అంటూ సర్పంచ్ పిల్లల తల్లిదండ్రులకు దిశా నిర్దేశం చేశారు

## నూతన వదువరులను పెళ్లి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా ఖాన్.



సంగారెడ్డి జిల్లా 23, ఏప్రిల్ ( సామాజిక తెలంగాణ ).

సంగారెడ్డి పట్టణంలోని కంది మండల జుల్కల్ గ్రామ మాజీ ఎంపీటీసీ ఎండీ హైదర్ అలీ కుమార్తె వివాహ వేడుకల్లో ముఖ్య అతిథి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఖాజా ఖాన్, జుల్కల్ గ్రామ సర్పంచ్ జుబేర్ హాజరై వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో నైతిక విలువలు పెంపొందేందుకు ఒకేషనల్ బైబిల్ స్కూల





నాగార్జునసాగర్ ఏప్రిల్ 24 సామాజిక తెలంగాణ

మున్సిపాలిటీ స్థానిక హిల్ కాలనీలోని క్రీస్తు లూథరన్ దేవాలయంలో నిర్వహిస్తున్న వి.బి.ఎస్ (వేకేషనల్ బైబిల్ స్కూల్) కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని రెవరెండ్ ఫాదర్ ఎడ్ల రాజేశ్వరరావు, రెవరెండ్ ఫాదర్ ఎడికేవి ప్రసాద్ ఆధ్వర్యంలో సంఘ పెద్దల సమక్షంలో ప్రారంభించారు.మొదటి రోజు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 60 మంది చిన్నపిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారని వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే ఉద్దేశంతో ఈ విద.బి.ఎస్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బైబిల్ కథలు, ఆధ్యాత్మిక పాటలు, వినోదాత్మక కార్యాచరణల ద్వారా క్రైస్తవ ధర్మంలోని నైతిక విలువలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నామని రెవరెండ్ ఫాదర్ ఎడ్ల రాజేశ్వరరావు తెలిపారు. పిల్లల్లో మంచి ప్రవర్తన, ప్రేమ, క్రమశిక్షణ వంటి గుణాలను పెంపొందించడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆత్మీయ, మానసిక అభివృద్ధికి దోహదం చేస్తాయని సంఘ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియన్ ఎన్జీవో అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతగా

**- అంబేద్కర్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు ముత్తి గల్ల రామచంద్రం**



సామాజిక తెలంగాణ న్యూస్ చిన్న శంకరంపేట్ ఏప్రిల్ 24

హైదరాబాదులో సరస్వతి ఆడిటోరియంలో జరిగిన బహుజన ఆత్మీయ సదస్సు కార్యక్రమంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి గ్రామాల నుండి అంబేద్కర్ వారసులను గుర్తించి అంబేద్కర్ వాదనలను సొసైటీకి నిలువెత్తుగా ప్రజల మధ్యలకు తీసుకుపోయే వ్యక్తులను గుర్తించి లక్ష్యంగా డాక్టర్ లయన్ స్ఫూర్తి ఇండియన్ ఎన్జీవో సంస్థ అధ్యక్షులు డాక్టర్ రమేష్ చిన్న శంకరంపేట్ మండల కోర్విపల్లి గ్రామానికి చెందిన ముత్తిగల రామచంద్రం ని అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతగా ఎన్జీవో సంస్థ వారు రామచంద్ర చేసిన అంబేద్కర్ కొన్ని కార్యక్రమాలను చూసి అతనికి అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతగా జూన్ 15న హైదరాబాద్ సరస్వతి ఆడిటోరియంలో లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా ఇస్తున్నట్లు తెలిపారు, ముత్తిగళ్ళ రామచంద్రం మాట్లాడుతూ నన్ను గుర్తించి ఈ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతగా నన్ను సెలక్షన్ చేసిన కమిటీ సభ్యులకు ముఖ్యంగా లయన్ ఆకుల రమేష్ కి అదేవిధంగా మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ డాక్టర్ వరిగుంతం కృష్ణ కి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియ జెస్తున్నట్లు రామచంద్రం తెలపడం జరిగింది, అదేవిధంగా ఈ అవార్డు తీసుకున్న తర్వాత మరి ఇంకా అంబేద్కర్ భావ జనాలకు అనుకూలంగా బడుగు బలహీన వర్గాలకు ఏ సమస్య వచ్చిన ముందులా ఉండి బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు

# గ్రామ పంచాయితీ పాత బిల్లులపై సంతకం పెట్టలేదు

**కలెక్టర్ కు విన్నవిస్తా**

**- మాజీ సర్పంచ్ కిరణ్ బాబు**



తల్లాడ ఏప్రిల్ 24, సామాజిక తెలంగాణ న్యూస్ ..

2023 -24 సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయితీ బిల్లులపై ప్రస్తుత సర్పంచ్,ఉప సర్పంచ్ ఇప్పటివరకు సంతకాలు పెట్టలేదని తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు విలేకరులకు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పాత సర్పంచుల బిల్లులను చెల్లించాలని అధికారికంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ తనకు మాత్రం ఇప్పటివరకు బిల్లులపై సంతకాలు కాలేదని వెల్లడించారు. తల్లాడ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బిల్లులు క్లియర్ చేసినప్పటికీ తమ గ్రామ నోట్ పైల్ పై ఇప్పటివరకు చేయలేదన్నారు.ఈ విషయమై అనేకసార్లు మండల పరిషత్ అధికారులకు తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తనకు న్యాయం చేయాలని కోరతానని కిరణ్ బాబు విలేకరులకు తెలిపారు .

# భద్రాద్రి కొత్తగూడెం ఆర్యవైశ్య సంఘం హర్షం



సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బ్యూరో న్యూస్ ఏప్రిల్ 24

.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల ఆర్యవైశ్య సమాజంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, సేవా రత్న అవార్డు గ్రహీత శ్రీ కడవెండి విశ్వనాథ్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు.కృతజ్ఞతలు తెలిపిన.ప్రముఖులు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి.ఈ చారిత్రాత్మక జీవో జారీ చేసినందుకు.ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, డైనమిక్ లేడీ లెజెండ్ కాల్వ సుజాత గుప్తాకిఎంతో కృషి చేసి సాధించినందుకు పినపాక ఎమ్మెల్యే.పాయం. వెంకటేశ్వర్లుకి. సహకారం.అందించినందుకు.ఆర్యవైశ్యుల కుల దైవమైన శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ద్వారా వైశ్య సమాజ ఆత్మగౌరవాన్ని పెంచారని, తరతరాలుగా ఉన్న కోరిక నెరవేరిందని శ్రీ విశ్వనాథ్ గుప్తా పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 24

చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..... అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో మానసిక వికాసం, సృజనాత్మకత పెంపొందించే విధంగా బోధన ఉండాలని సూచించారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీలను బలోపేతం చేస్తోందని, పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలని టీచర్లకు సూచించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న చిన్నారులకు అభినందనలు తెలిపి, ప్రశంసాపత్రాలు అందజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## నవ శకానికి నాంది పలుకుదాం సామాజిక తెలంగాణకు బాటలు వేద్దాం



హైదరాబాద్, ఏప్రిల్ 24, సామాజిక తెలంగాణ:-

కొత్త రాజకీయ శక్తికి స్వాగతం పలుకుదాం మునిరాబాద్ మేడ్చల్ జిల్లాలో అద్వైయ కన్వెన్షన్ హాల్లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని రాచకొండ మల్లేష్ పిలుపునిచ్చారు. జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తో కలిసి సమావేశమైన రాచకొండ మల్లేష్ కవిత మేడం రాజకీయ చతురత కు మారు పేరు సంక్షేమ ఆలోచనలకు అనుగుణంగా స్పందిస్తూ తనతో కలిసి రాజకీయంగా చైతన్యం చేసేందుకు యువతను క్రియాశీలకంగా నడిపేందుకు ఒక నవ నాయకత్వంలో పనిచేసేందుకు మనస్ఫూర్తిగా ప్రయాణం సాగిస్తున్నట్లు రాచకొండ మల్లేష్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న మేడ్చల్ లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తన స్నేహితులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు అభిమాన కార్యకర్తలకు సాదరంగా ఆహ్వానం పలుకుతూ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ కార్మికులు చేస్తున్నటువంటి రాజ్యాంగబద్ధమైన న్యాయమైన హక్కుల కోసం సమ్మెలో

**-TSRTC డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మశాంతి చేకూరాలని బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు.**



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈరోజు స్థానిక మార్కండేయ కాలనీ లో బీసీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో శంకర్ గౌడ్ ఆత్మ శాంతి చేకూరాలని భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట మండలం. ముత్తోజి పేటలో ఝా=ుజ డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేస్తూ ఈరోజు శుక్రవారం రాత్రి సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని రాజేష్ థియేటర్ సమీపంలో గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కోవత్తులతో నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వక్తలు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి హక్కుల కోసం పోరాటం చేయడంలో ఎలాంటి తప్పులేదు ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు.. ప్రభుత్వం నుండి రావలసిన హక్కుల కోసం సమ్మెలో పాల్గొంటూ ఎన్నో విధములైన నిరసనలతో ముందుకు పోతూ వారి యొక్క హక్కుల కోసం ధర్మ పోరాటంలో వారు ఆత్మభలి దానాలు చేసుకోవడం మమ్మల్ని ఎంతో కలచివేచిందని ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ లేనిలోటు కార్మిక వర్గానికి వారి కుటుంబానికి తీరని లోటు అని. ఇలాంటి ఆత్మ బలిదానాలు కాకుండా కార్మిక వర్గం కోసం వారి హక్కుల పరిరక్షణ కోసం సాధించుకోవాలి కానీ ఇలాంటి ఆత్మబలిదానాలు వద్దని తెలియజేయడం జరిగింది ... ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి ఝా=ుజ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక శ్రద్ధాంజలి తెలిపినారు......... ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ చిలుక శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ కోలా మల్లేశం జనరల్ సెక్రెటరీ ఉట్ల దేవచారి పిట్ సెక్రటరీలు కడారి కుమారస్వామి. చెరుకు శ్రీనివాస్. విక్రమ్ గౌడ్. బుర్ర జగన్ గౌడ్ కొండ శ్రీనివాస్ మేకల రాజేష్ సాయినాథ్ ఇతర నాయకులు పాల్గొన్నారు .

## బి ఆర్ ఎస్ నాయకులు వ్యాల హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన చెల్లెలు రాసూరి సాహితి



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

రామగుండం నియోజకవర్గం 9వ డివిజన్ వినోబా నగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన చెల్లెలు రాసూరి సాహితి తల్లిదండ్రులు చనిపోవడం వలన ఒంటరిగా ఉంటుంది ఈనెల ఆదివారం రోజున అనగా 26వ తేదీన తన వివాహం ఉన్నందున పెళ్లి ఖర్చుల గురించి ఎఎ= ఫౌండేషన్ వ్యవస్థాపకులు దీ=ూ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి కడమండ శ్రీహరి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయంపై హరీష్ అన్న వెంటనే స్పందించి వివాహ ఖర్చుల గురించి ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడమండ శ్రీహరి పోయిల రవి కుమార్ బొబ్బిలి సతీష్ రోడ్డ సంపత్ పల్లె మహేందర్ కందుగుల రాజు మరియు మాల సంఘం ముఖ్య నాయకులు నంది నరేష్. పిట్టల వెంకటి. నూకల మొండి.నంది నాగేశ్వరరావు మరియు బస్తీ పెద్ద మనుషులు బెద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేసిన వ్యాల హరీష్ రెడ్డి కి చెల్లెలు రాసూరి సాహితి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## రామారావు పేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం






మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, (సామాజిక తెలంగాణ):

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని రామారావు పేట గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిఎం ఎం. మదన్మోహన్ మాట్లాడుతూ ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీని ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చని,గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డా. కె.పవన్ మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో స్థానిక గ్రామ మహిళలు, వృద్ధులు,రోగులు వైద్యపరీక్షలు చేయించుకున్నారని, వారికి తగు విధంగా మందులు పంపిణి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# క్యాన్సర్ తో పోరాటం
# చిన్న వయసులో పెద్ద కష్టం

**-వైద్యానికి 35 లక్షల అప్పు చేసిన వైనం**

**-మరో 20 లక్షలు ఉంటే ప్రాణాలు నిలబడుతాయి.**





మందమర్రి ఏప్రిల్ 24, (సామాజిక తెలంగాణ):

తమ పిల్లలను ప్రయోజకులను చేయాలని ఆ తల్లిదండ్రులు కోరుకున్నారు. ఈ క్రమంలో ఉన్నంతలో సర్దుకుంటూ ఎదురైన ఒక్కో కష్టాన్ని దాటుకుంటూ ముందుకు సాగారు. అయినా కూడా ఆ దేవుడు వారిపై దయ చూపలేదు. బడికి వెళ్లి చదువుకుంటూ.. తోటి పిల్లలతో ఆడుకునే వయసులోనే మాయరోగం వెంటాడింది. ఫలితంగా ఒక్కసారిగా ఆ కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకుని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న ప్రైవేటు స్కూల్ ఉపాధ్యాయుడు. మందమర్రి రెండోజోన్లో నివాసం ఉంటున్న వేనవంక నారాయణ- శ్రీలత దంపతులకు కూతురు మనస్విత కొడుకు రిషికేశ్వర్ సంతానం. ఈ దంపతులు ప్రైవేట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ తమ పిల్లలకు ఏ లోటు రాకుండా మంచిగా చూసుకుంటున్నారు. కొడుకు రిషికేశ్వర్ మందమర్రి మాంటిస్సోరి పాఠశాలలో 4వ తరగతి, కూతురు మనస్విత మోడల్ పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేశారు. చిన్నతనం నుంచి చదువులో చురుకుగా ఉండే రిషికేశ్వర్ తల్లిదండ్రులు, తోటి వారి పట్ల బాధ్యతగా,మంచిగా ఉండేవారు. ఈ కష్టం పగవాడికి రావద్దు నాలుగు నెలల క్రితం రిషికేశ్వర్ తోటి పిల్లలతో ఆడుకుంటూ ఒక్కసారిగా అస్వస్థతకు గురైయ్యారు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మంచిర్యాల,కరీంనగర్, వరంగల్ ఆసుపత్రుల్లో హైదరాబాద్ చూపించిన నయం కాలేదు. దీంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయగా క్యాన్సర్ (బ్లడ్ క్యాన్సర్, ఏఎంఎల్)గా వైద్యులు నిర్ధారించడంతో ఒక్కసారిగా తల్లిదండ్రులకు గుండె ఆగినంత పని అయింది. అభం శుభం తెలియని ఈ వయస్సులో కొడుకు ప్రాణంతకమైన జబ్బు రావడం ఏంటి దేవుడా అని నిద్రలేని రాత్రుళ్ళు గడిపారు. షాక్ నుంచి కొలుకోవడానికి చాలా రోజుల సమయం పట్టింది. ఆడిపాడే వయస్సులో కొడుకు దయనీయ పరిస్థితి చూసి మౌనంగా రోదిస్తున్న తీరు అందరిని కలిచివేసింది. రూ. 35లక్షల అప్పు మరో రూ. 20 లక్షలు కావాలి,పదేళ్ల వయసు ఉన్న కొడుకును కాపాడుకునేందుకు ఆ తల్లిదండ్రులు ఎక్కని గడప లేదు. మొక్కని దేవుడు లేదంటే అతిశయోక్తికాదు. దొరికిన చోటల్లా స్తోమతకు మించి రూ. 35 లక్షలు అప్పు చేసి మరి నాలుగు నెలలుగా కొడుకు వైద్య చేయిస్తున్నారు. తమ్ముడిని రక్షించుకునేందుకు అక్క మనస్విత సైతం తన బోన్ మ్యార్'. ఇచ్చిందంటే ఆ కుటుంబంలో ప్రేమ అప్యాయతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం పూర్తి వైద్యం అందించి బాబు బ్రతికి బయటకు రావాలంటే మరో రూ. 20 లక్షల అవసరం ఉందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే అప్పు కోసం తిరిగి తిరిగి మానసికంగా , శారీరకంగా అలసిపోయిన తల్లితండ్రులు ఎవరైన దాతలు వచ్చి అడుకోబోతారా అని దయనీయ స్థితిలో ఎదురు చూస్తున్నారు. మూడేళ్ల క్రితం అగ్ని ప్రమాదం,మూడేళ్ల క్రితం వీరి కుటుంబ సభ్యులందరు బయటకు వెళ్లగా షాట్ సర్క్యూట్ కారణంగా ఇళ్లు పూర్తిగా దగ్ధం అయింది. ఇంట్లో ఉన్న సామగ్రి, వస్తువులు కాలిపోగా రూ. 10 లక్షల నష్టం వాటిల్లి కుటుంబం రోడ్డున పడింది. ఈ సంఘటన నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో ఇప్పుడు ఈ దుస్థితి రావడంతో వీరి కుటుంబం కన్నీటి పర్యంతం అయింది. మనసున్న దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. దాతలు ఎవరైన రిషికేశ్వర్ కు వైద్యం కోసం డబ్బులు ఇవ్వాలనుకుంటే గూగుల్ పే,ఫోన్పే నెంబర్: 9949156031(వేనవంక నారాయణ శ్రీలత)కు పంపించాలని వేడుకుంటున్నారు .

# హెల్మెట్ ధరించకుంటే యమలోకం తథ్యం

**-ఎస్టీపీపీలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం**

**-యముడు, చిత్రగుప్తుని వేషాలతో వినూత్న ప్రచారం**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, (సామాజిక తెలంగాణ),:

జైపూర్ మండల పరిధిలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) లో శుక్రవారం రోజున రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టీపీపీ జిఎం ఎం. మదన్మోహన్ పాల్గొన్నారు. ప్లాంట్లోని ఉద్యోగులకు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తే యమలోకం తథ్యం అని అర్థమయ్యేలా తెలియజేసిన యముడు చిత్రగుప్తుడు. ఎస్టిపిపి మెయిన్ గేట్ ముందు శ్రీరాంపూర్ కళాకారులు తాజుద్దీన్, మేడ పెద్దయ్య అను ఇరువురు తో యముడు, చిత్రగుప్తుని వేషధారణ వేయించి వాహనదారులకు రోడ్డు భద్రతపై వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ పాటించని వారికి ఏదైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబం రోడ్డున పడుతుందని కళాకారులు నాటకీయంగా వివరించారు. అనంతరం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిఎం మదన్మోహన్ మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగే వరకు వేచి చూడకుండా ముందుగానే రక్షణ సూత్రాలు పాటిస్తూ వాటిని నివారించాలన్నారు. దేశంలో ప్రతిరోజు వేలాదిమంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి గమ్యం చేరడం కంటే, సురక్షితంగా ఇంటికి చేరడం ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ హెల్మెట్, సీటు బెల్టును విధిగా ధరించడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతుల, పవర్మెక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, డిజీఎం (సి అండ్ ఐ) శివ ప్రసాద్, డిజీఎం (ఆపరేషన్స్) సంతోష్ కుమార్, డిజీఎం (పర్సనల్) కిరణ్ బాబు, డిజీఎం (యాష్) స్వామి రాజు, ఎస్ఈ (స్టోర్) శ్యాం సుందర్, ప్లాంటు సేఫ్టీ అధికారి పులి సురేష్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మనాలి ఠాకూర్ భక్తి దర్శనం
# రామగుండం ప్రజల కోసం ఆధ్యాత్మిక

**-పవిత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామివారి సన్నిధిలో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు**



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆంజనేయ స్వామివారికి గద సమర్పించడం ద్వారా తన ఆధ్యాత్మిక నిబద్ధతను చాటుకున్నారు : భక్తి, సేవా తత్వం కలిగిన మనాలి ఠాకూర్ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ, రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం తనవంతు పాత్రను సమర్థంగా పోషిస్తున్నారు నియోజకవర్గంలో విద్య, ఆరోగ్యం, మహిళా సంక్షేమం, చిన్నారుల పోషణ వంటి రంగాల్లో ఆమె చూపిస్తున్న శ్రద్ధ ప్రజల్లో మంచి ఆదరణ పొందుతోంది ఈ దర్శనం సందర్భంగా దేశం సుభిక్షంగా ఉండాలని, ముఖ్యంగా రామగుండం ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో జీవించాలని ఆంజనేయ స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు సమాజంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి నెలకొనాలని కోరుతూ, ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు ఈ భక్తి దర్శనం ద్వారా మనాలి ఠాకూర్ గారి ప్రజాసేవా దృక్పథం మరింత ప్రతిఫలిస్తూ, రామగుండం ప్రజల పట్ల ఆమెకున్న ఆత్మీయతను తెలియజేసింది

# మంత్రి దామోదర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి రోడ్డు భూమి పూజ





**-రూ. 70 లక్షలతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.**

ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్:- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతోందని, అందులో భాగంగానే టేక్మాల్ మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులకు మోక్షం లభిస్తోందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో, వేల్పుగొండ గ్రామ పరిధిలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. దశాబ్దాల కల సాకారం వేల్పుగొండ ఎస్సీ కాలనీ నుంచి బొల్లిగుంట తండా వరకు ఉన్న అధ్వాన్నపు రహదారిని నిర్మించాలని తండావాసులు గత పదేళ్లుగా కోరుతున్నారు. ప్రజల విన్నపాన్ని మంత్రి దామోదర దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఆర్ అండ్ బి (=ఐడీ) శాఖ ద్వారా 70 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఈ క్రమంలోనే శుక్రవారం ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు. ఈ సందర్భంగా బొల్లిగుంట తండా నివాసితులు మాట్లాడుతూ.. "పదేళ్ల కాలంలో ఎవరూ పట్టించుకోని మా రోడ్డు కష్టాలను మంత్రి దామోదర రాజా నరసింహ తీర్చారు. వర్షాకాలంలో మేం పడే ఇబ్బందులు ఇకపై ఉండవు. ఈ అభివృద్ధికి కారకులైన మంత్రి దామోదర్ రాజనర్సింహకు మేం ఎప్పటికీ రుణపడి ఉంటాం" అని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈ భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుడి దాస్, ఉప సర్పంచ్ సుధాకర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్, ఆకుల గంగారం, యోహాన్, మాజీ సర్పంచ్ లు పౌలు, మాన్య నాయక్, నారాయణ, నర్సింలు మరియు తండా గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుడు అమరజీవి కోల శంకర్ గౌడ్ కు ఘన నివాళి



నేరేడుచర్ల /సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 24

ఆర్టీసీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ నర్సంపేట డిపోలో నిన్న బలవన్మరణానికి పాల్పడిన కార్మికుడు కోల శంకర్ గౌడ్ కు సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తిలు వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... శాసనసభ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు నేటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం తో తప్పనిసరి సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజుల తరువాత చర్చలకు పిలిస్తే.....చర్చలు అసంపూర్తిగా మిగలడం వల్ల అనివార్యంగా సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని అయినప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం కార్మికుల పట్ల సాలుకూల ధోరణి అవలంబించకపోవడంతో విసిగిత్తిగా కార్మికుడు కోలా శంకర్ గౌడ్ బలవర్మరడానికి పాల్పడి పెట్రోల్ పోసుకొని ఒంటికి నిప్పు పట్టించుకొని మరణించాడని అతడికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుతుంటే కేవలం 10 లక్షలు చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని తక్షణమే కోటి రూపాయలు చెల్లించడమే కాకుండా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని వేతన సవరణ చేయాలని కార్మిక సంఘాలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చేయూత అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతశీనాగిరెడ్డి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు టిఆర్ఎస్ నాయకులు పెరుమాళ్ళ సతీష్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ మాదిగ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొప్పు లక్ష్మీనారాయణ జనసేన నాయకులు సాయి చరణ్ కొమ్రరాజు శ్రీను కాలం నాగయ్య ఏమి రెడ్డి శంకర్ రెడ్డి రామ్ సైదులుఆర్టీసీ కార్మికులు వేముల శ్రీనివాస్ సైదులు ఊదర వెంకన్న బండి శ్రీనివాస్ ఆకుల జగతయ్య పోలగాని భరత్ మొయినుద్దీన్ విజయ వాణి జ్యోతి మల్లికాంబ పుష్ప పాల్గొన్నారు.

# కాలేశ్వరం తీర్పుతో కాంగ్రెస్ కు షాక్ బీ ఆర్ ఎస్ కు ఊరట





శాలిగౌరారం, ఏప్రిల్ 24,(సామాజిక తెలంగాణ):- కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పి సి ఘోష్ కమిషన్ నివేదిక అంత తప్పుల తడకని పి సి ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రి.కేసిఆర్,మాజీ మంత్రి హరీష్ రావు పైన ఎలాంటి చర్యలు తీసుకోకూడదని తెలంగాణ ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐతగోని వెంకన్న గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐతగోని వెంకన్న గౌడ్,బిఆర్ఎస్ నాయకులు కట్ట వెంకట్ రెడ్డి,మామిడి సర్వయ్య లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు,420 హామీలను అమలు చేయలేక,ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కాళేశ్వరం పైన అసత్య ప్రచారంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ తెలంగాణ జాతిపిత కేసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లను బదనం చేస్తూ కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు.కేసిఆర్ కృషి వలన నే దేశం లో నే పంజాబ్ తర్వాత,వడ్లు పండించే రెండో రాష్ట్రంగా తెలంగాణ అవతరించిదని,తెలంగాణ లోనే నల్గొండ మొదటి జిల్లా గా నిలిచిందని అని అన్నారు.అలాంటి గొప్ప ముఖ్యమంత్రి కే సి ఆర్ మీద అపనిందలు వేసి బదనాం చేయాలనే కుట్ర ఇటీవలే కోర్ట్ తీర్పు వలన బయటపడిందని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి గా విఫలం అయ్యిందని, దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో అంతులేని వ్యతిరేకత ఏర్పడిందని,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్,బీజెపి పార్టీలను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చాడ హతీష్ రెడ్డి,జేరిపోతుల చంద్రమౌళి,నూక జానయ్య,మామిడి రమేష్,పనికెర కమలాకర్,బాకీ వెంకటయ్య,అక్కినపెల్లి శ్రీరాములు,రాచకొండ గణేష్,అశోక్ రెడ్డి,నారగోని వీరయ్య,తూళ్ల వెంకన్న,శీలం శంకర్,నిమ్మల వెంకటయ్య,కప్పల శంకర్,లతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జియాన్ ప్రార్థన మందిరం సౌజన్యంతో

**-పాస్టర్ తిమోతి చేత తల్లాడలో మెగా చలివేంద్రం ఏర్పాటు**







తల్లాడ ఏప్రిల్ 24,సామాజిక తెలంగాణ న్యూస్.. సర్వింగ్ కమ్యూనిటీస్ ఇన్ క్రీస్తు లవ్ అనే నినాదంతో, సమాజసేవే లక్ష్యంతో జియాన్ ప్రార్థన మందిర ఉపదేశకులు,రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఆర్గనైజర్ పాస్టర్ దారెల్లి తిమోతి చేత తల్లాడలో మెగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవ చేయాలన్న ఆలోచన,ఆ లక్ష్యం వైపు ప్రయాణించడం ఎంతో ఉన్నతమైన ప్రక్రియని, ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకొని సాటి మనిషికి సహాయపడాలన్న దృక్పధాన్ని మరింత పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం నిర్వాకులు పాస్టర్ తిమోతిని అభినందించారు. అనంతరం చలివేంద్ర నిర్వాహకులు ఇండియా ఆర్చ్ బిషప్ గా ఎన్నో ఉన్నతమైన సేవలు అందజేసిన స్థానిక జియాన్ ప్రార్థన మందిరం పాస్టర్.రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఆర్గనైజర్ పాస్టర్ దారిల్లి తిమోతి మాట్లాడుతూ నాకు చేతనైనంత మేర సమాజానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని క్రీస్తు చూపిన బాటలో నడిచేందుకు,పేద ప్రజల సేవకై నా అడుగులు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.ఇది నాకెంతో సంతోషాన్ని, సంతృప్తినిచ్చిందని ఆయన తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రేజర్ల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు,ఆర్ ఐ ఖాజా మొయినుద్దీన్, నాయకులు నల్లగొర్ల కృష్ణయ్య,తల్లాడ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ పాస్టర్ టి. ఇశ్రాయేలు,సీనియర్ పాత్రికేయులు,మనం రిపోర్టర్ గొడ్ల బాబురావు, నారపోగు ప్రసాద్, కాంపాటి రవి,రేగళ్ల శ్రీనివాసరావు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిశెట్టి తమిళనాడు పర్యటన

**-సోమవారం నుంచి ప్రజలకు అందుబాటులో**



సామాజిక తెలంగాణ ఏప్రిల్ 24 సరోజినాపురం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజినాపురం ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఒ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు తమిళనాడు పర్యటనకు వెళుతున్నారు. ఈ పర్యటనలో పాండిచ్చేరి, వెలంకన్నీ తదితర ప్రాంతాలను సందర్శించి ఆదివారం సాయంత్రం తిరిగి రానున్నారు. సోమవారం నుండి మద్దిశెట్టి సామేలు మళ్లీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేస్తున్నాము

# రవీంద్రభారతిలో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు






హైదరాబాద్, ఏప్రిల్24, సామాజిక తెలంగాణ:- తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలలో భాగంగా ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మల్లం రమేష్ మిమిక్రీ తో అలరించారు. మరో కళాకారుడు విజయ్ కాంత్ మ్యాజిక్ తో ప్రేక్షకుల ప్రశంసలు పొందినారు. ఈ కళాకారులను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ సింహారెడ్డి ఐ.ఏ.ఎస్., సత్కరించినారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నర్సింలు తెలంగాణ సాంస్కృతిక సారథి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ సాంస్కృతిక శాఖ సలహాదారులు కవి యాకూబ్, దినకర్, పల్లె నర్సింహ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యానందాచారి వ్యాఖ్యాతగా వ్యవహరించినారు.

# కరీంనగర్ లో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె







**-ఆర్టీసీ కార్మికులు తమ న్యాయ పరమైనడిమాండ్లు వేతన సవరణ,కార్మికులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలు వేతనాల చెల్లింపు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని పూర్తి స్థాయిలో అమలు చేయాలి.**

(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రవీణ్ రెడ్డి)ఏప్రిల్-24

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె 3వరోజు కొనసాగుతుంది.కరీంనగర్ బస్టాండ్ లో బస్సులు లేక ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు.ప్లాట్ ఫామ్ లో బస్సులతో ఎప్పుడు నిండిపోయేది.ఇప్పుడు ప్లాట్ ఫామ్ పై బస్సులు లేక బస్టాండ్ బోసిపోయింది. ప్రయాణికులతో ఎప్పుడు బస్టాండ్ కిట కిటలాడేది. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయపరమైన డిమాడ్లను నెరవేర్చాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కారం చేయాలని కార్మికులు కోరుతున్నారు. ఆర్టీసి యాజమాన్యం ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బస్సులను ప్రైవేట్ డ్రైవర్లను,కండక్టర్లను నియమించి డ్రైవర్ కు రోజుకు 1,000 రూపాయలు కండక్టర్ కు రోజుకు 800 రూపాయల చొప్పున ఇచ్చి ఆర్టీసీ యాజమాన్యం పోలీస్ బందోబస్తు నడుమ బస్సులను నడుపుతున్నారు.ఆర్టీసీ బస్సులు డిపో నుండి బైటికి తీసుకువచ్చే క్రమంలో బస్సులను ఆర్టీసీ కార్మికులు బైటికి రానివ్వకుండా నిలబడి బస్సులను అడ్డుకున్నారు.కాసేపు ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.వెంటనే పోలీస్ సిబ్బంది చేరుకొని ఆర్టీసీ కార్మికులను ఆందోళన విరమించాలని,లేకుంటే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. కార్మికులకు పోలీసులు నచ్చజెప్పారు.వెంటనే ఆర్టీసీ కార్మికులు ఆందోళన విరమించారు.కరీంనగర్ లోని 1వ, 2వ డిపోలో కలిపి సుమారు 600మంది ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.-ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లు మరియు సమస్యలు:వేతన సవరణ చేసి కార్మికులకు రావాల్సిన పీఆర్సీ,బకాయి వేతనాల చెల్లింపు. విలీనం అమలు చేయాలి.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని పూర్తి స్థాయిలో అమలు చేయడం.ప్రైవేటీకరణ నిరోధం ప్రైవేట్ డ్రైవర్లు, కండక్టర్లను నియమించకూడదనే డిమాండ్.డిపోల ఆధునీకరణ చేసి డిపోలలో మౌలిక సదుపాయాల కల్పన మరియు కొత్త బస్సుల కొనుగోలు చేయాలి. నిధుల విడుదల చేసి సంస్థకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కార్మికుల వేతన సమస్యలు, ఉద్యోగ భద్రత,అధిక పని భారం వంటి ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు ప్రధానంగా 32 డిమాండ్లతో సమ్మెకు దిగారు. ఇందులో ప్రధానంగా వేతన సవరణ,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,బకాయిల చెల్లింపు వంటి సమస్యలు ఉన్నాయి.సుమారు 43,000 వేల మంది కార్మికులు సమ్మెలో పాల్గొనగా,32డిమాండ్లలో 29 వాటికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని,చర్చల ద్వారా పరిష్కారానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ప్రకటించింది.సమ్మె కారణంగా బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి.ఆర్టీసీ సమ్మెలో భాగంగా కరీంనగర్ లో ఆర్టీసీ కార్మికులు సుమారు 600మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.ఆర్టీసీ యాజమాన్యం ప్రైవేట్ డ్రైవర్లు,కండక్టర్ లతో బస్సులు నడిపిస్తుంది.తగినన్ని బస్సులు లేక ప్రజలు,స్టూడెంట్స్ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.కార్మికులు సమ్మెను విరమించి, చర్చలకు రావాలని ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తుంది.ఆర్టీసీ సమ్మె లో భాగంగా ఆత్మహత్య చేసుకున్న కార్మికుడు నర్సంపేట మండలం మత్తోజిపేటలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. ఈ ఘటనలో ఆయన ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయి.80 శాతం కాలిన గాయాలతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా కర్మాన్‌ఘాట్ వద్ద మరణించాడు.అంతిమ యాత్రలో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను స్టేషన్ ఘనపూర్ వద్ద అడ్డుకున్న పోలీసులు అడ్డుకున్నారు. పలువురు రాజకీయ నాయకులు ఆకుటుంబాన్ని పరామర్శించారు .ప్రభుత్వం మరణించిన కార్మికుడి కుటుంబానికి 10లక్షల రూపాయలు పరిహారం అందించింది.అలాగే కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీ ఉద్యోగం ఇస్తామని హామీఇచ్చారు.ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇల్లు చేయనున్నట్లు ఆర్డీఓ ఉమారాణి తెలిపారు.తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో,ప్రభుత్వం మరియు ఆర్టీసీ జేఏసీ నేతల మధ్య తీవ్ర ఉత్కంఠ నడుమ కొనసాగుతున్నాయి. మంత్రుల కమిటీతో చర్చలు:డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన,మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులతో కూడిన కమిటీ ఆర్టీసీ జేఏసీ నేతలతో చర్చలు జరుపుతోంది. సమ్మె నిలిపివేతకు యోచన ఏప్రిల్ 22 నుండి ప్రారంభమైన సమ్మెను నిలిపివేయాలని,చర్చల ద్వారా పరిష్కారం కనుగొనాలని ప్రభుత్వం కోరుతోంది.జేఏసీ పట్టు:32 డిమాండ్ల సాధన, ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణ పీఆర్సీ అమలు,మరియు ఇతర హామీలపై స్పష్టమైన హామీ కోసం జేఏసీ పట్టుబడుతోంది.తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కారం చెయ్యాలని,సమ్మెను విరమించేది లేదని సమ్మె మరింత ఉధృతం చేస్తామని ఆర్టీసీ కార్మికులు తెలియజేశారు.

## లక్షలాది ఎకరాలకు సాగునీటిని అందిస్తున్న కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాలను మానుకోవాలి

**-శంషాబాద్ టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, కొనముల శ్రీనివాస్.**

**-ఇప్పటికైనా ప్రభుత్వం కేసీఆర్,హరీష్ రావులను బదులాం చేయడం మానుకోవాలని సూచన**



శంషాబాద్ సామాజిక తెలంగాణ

తెలంగాణ రాష్ట్రంలోని రైతంగానే ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో అప్పటి సీఎం కేసీఆర్ 94 వేల కోట్ల నిధులతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని శంషాబాద్ టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి,కొనముల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం శంషాబాద్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..పిసి ఘోష్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ నేతల తీరులో మార్పు రావాలని,ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచించారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా,యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు పనులను పూర్తిచేసిన కేసీఆర్,హరీష్ రావులను బదులాం చేయాలని ఉద్దేశంతో కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలు గమనించారని,హైకోర్టు తీర్పుతోనైనా నేతల ఆలోచనలు మార్పు రావాలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై బ్యారేజీలు,భారీ కెనాల్సు, మినీ కాలువలు ఎన్నో ఉన్నాయని,వాటికి అవసరమయ్యే సబ్స్టేషన్లు, మోటార్లు వంటి మౌలిక వసతులను కల్పించారని గుర్తు చేశారు.మేడిగడ్డ బ్యారేజ్ లోని కేవలం రెండు పిల్లర్లుకు పగుళ్లు వస్తే ప్రాజెక్టు మొత్తం కూలిపోయింది అనే రీతిలో ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ తీరును ప్రపంచ దేశాలు సైతం అభినందించాయని,సాగునీటి నిపుణులు సైతం ప్రశంసంచారని పేర్కొన్నారు.నేడు లక్షలాది ఎకరాలకు నీళ్లలో అందిస్తున్న ప్రాజెక్టుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయాలకు పాల్పడడం సరికాదని,ఇప్పటికైనా కాళేశ్వరం ద్వారా పూర్తిస్థాయిలో నీళ్లు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య,రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి,రాజేందర్,పరమేశ్వరి నరేందర్,దీపా మల్లేష్, రమేష్, హనుమంత, పరంధాములు,గుంటి చరణ్, పవిత్ర సాగర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .

## 26న అదర్శ్ నగర్ కాలనీలో నగర సంకీర్తన




జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతి నిధిఏప్రిల్ 24:

జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న ఆదివారం ఉదయం 6 గంటలకు పట్టణంలోని అదర్శ్ నగర్ కాలనీలోని ఉద్యాన వనంలో 204వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల ప్రార్థన, కీర్తనలతో శోభాయమనంగా కొనసాగనుందని తెలిపారు. తదనంతరం గోల్డెన్ టెంపుల్ హైదరాబాద్ బాధ్యుల ద్వారా సత్సంగ ప్రవచనం, నరసింహ ఆరతి, ప్రసాద వితరణ ఉంటుందని వివరించారు. కార్యక్రమానికి భక్తులు సాంప్రదాయ వస్త్ర ధారణతో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు .

## సిరికొండలో రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు సౌకర్యవంతంగా, సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదాం రవి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ సి చైర్మన్ పుంద్ర నారాయణ రెడ్డి గారు, సర్పంచ్ ముదాం రవి గారు, ఉపసర్పంచ్ చిటుకుటి మల్లయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మ్యాదరవేని రాజు , మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్యాక్స్ సిబ్బంది, రైతులు, మహిళా సంఘం సభ్యులు ఢ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు సంఘీభావం తెలిపిన బీఎస్పీ నాయకులు

(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)ఏప్రిల్-24



బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు సంఘీభావం తెలుపుతూ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ తెలిపారు.కరీంనగర్ బస్ డిపోలో సమ్మె చేస్తున్న కార్మికులను కలిసి వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.వారికి బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తా అని చెప్పి వారి శ్రమను దోచుకుందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర రవాణా వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఆర్టీసీ కార్మికులను రోడ్డుపైకి లాగి,వారి పొట్ట కొడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 60 వేల మంది కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తుంటే, ప్రభుత్వం కనీసం స్పందించకుండా 'నలుగురు ఐఏఎస్ అధికారుల కమిటీ' పేరుతో కాలయాపన చేయడం కార్మికులను వంచించడమేనని అన్నారు. 2023లో అసెంబ్లీ సాక్షిగా చేసిన విలీన చట్టాన్ని అమలు చేయడానికి మళ్ళీ కొత్త కమిటీలు ఎందుకు? ప్రభుత్వం దగ్గర చిత్తశుద్ధి ఉంటే,తక్షణమే 'సర్వీస్ రూల్స్' ఖరారు చేసి,కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ప్రజలకు ఇబ్బంది - బాధ్యత ప్రభుత్వానిదే: సమ్మె వల్ల కోట్లాది మంది సామాన్య ప్రయాణికులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు కార్మికులు బాధ్యులు కారు.పంతాలకు పోయి చర్చలు జరపకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత వహించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్,జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు అక్కి బాలకిషన్,మానకొండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ నిశాని రాజమల్లు,కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు ఉల్లెందుల మహేష్,మానకొండూర్ అసెంబ్లీ అధ్యక్షులు కుమ్మరి సంపత్,ఉపాధ్యక్షులు గుర్రం సత్యనారాయణ,చొప్పదండి అసెంబ్లీ కార్యదర్శి కుమ్మరి సంతోష్,ఇల్లందకుంట మండలం అధ్యక్షులు మంకలి అమర్,సీనియర్ నాయకులు మాతంగి మల్లయ్య,బీవీఫ్ శివ ఆర్టీసీ కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com